ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
గురువారం 06, జులై 2023 16 పేజీలు




## కమనీయం.. రమణీయం.. రామయ్య కల్యాణం

8లో...




# అందరివాడు ఈ ఐపీఎస్

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త :** "అనునిత్యం ఎన్నో సవాళ్లు... ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపించాల్సిన పరిస్థితి... మారుమూల ఆదివాసీ గిరిజనులకు కొండంత అండగా నిలిచారు ఆ అధికారి... బాధ్యతలు చేపట్టగానే ఆయన ఎదుట గోదావరి వరదలు పెను సవాల్‌గా మారాయి... ప్రజల ప్రాణాలను కాపాడేందుకు... వారిని సురక్షిత ప్రాంతాల్లో ఉంచేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ కిందిస్థాయి సిబ్బందితో పాటు ఇతర అధికారుల సమన్వయంతో విజయవంతంగా వరద ముంపును అణిచివేశారు... తనదైన రీతిలో ప్రజల ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నారు.." అందరికీ ఆదర్శంగా నిలిచి ఉన్నతాధికారుల మన్ననలు అందుకున్నారు... ఆయనే మన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.

- ముందు డాక్టర్... తర్వాత ఎస్పీగా బాధ్యతలు
- ఆదివాసీలకు కొండంత అండ
- బాధ్యతలు చేపట్టగానే గోదావరి వరదల పెను సవాల్
- జిల్లా ఎస్పీగా ఏడాది పూర్తి
- ఆపరేషన్ చేయూతతో ప్రత్యేక ముద్ర
- సిబ్బంది సహకారం మరువలేనిది : ఎస్పీ వినీత్



2 లో..



9లో..

## చదువే ప్రపంచం ముందు ఎవరినైనా నిలబెడుతుంది

ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్






16లో..

## క్రీడలకు పెద్ద పీట

-క్రీడల్లో గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలి
-క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతి ప్రదానం చేసిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు






2లో..

ముగ్గురు శిశువులకు జన్మనిచ్చిన ఆదివాసీ మహిళ

# అందరివాడు.. ఈ ఐపీఎస్











(మొదటి పేజీ తరువాయి..)

సేవకుడే ఇప్పుడు ప్రజల రక్షకుడిగా మారారంటూ ప్రజలు అభినందన వెల్లువలు కురిపిస్తున్నారు. జిల్లాలో అంతకుముందు పనిచేసిన అనుభవం, భద్రాచలం ఏఎస్పీగా ఉన్న సమయంలో ఆయనకు జిల్లాపై ఉన్న పూర్తి పట్టు కారణంగా ఎస్పీగా పదోన్నతి పొందిన తర్వాత ఆయన మరింత చురుగ్గా తన కార్యనిర్వహణలో దూసుకుపోతున్నారు. అదే విధంగా ఛత్తీస్‌గడ్, ఒడిస్సా సరిహద్దు ప్రాంతం కావడం, పూర్తి ఏజెన్సీ జిల్లా కొత్తగూడెం, మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న జిల్లాలో ఆయన మావోయిస్టుల కార్యకలాపాలను ఆణిచివేయడంలో సిద్ధహస్తుడయ్యారు... అపరేషన్ చేయూతతో ఎంతో మంది జనజీవన స్రవంతిలోకి వచ్చి సామాన్యుల వలె జీవనం సాగించేలా ఆయన చర్యలు తీసుకుంటున్నారు. ఆయన వచ్చిన తర్వాత జిల్లాలో మావోయిస్టుల కార్యకలాపాలకు చెక్ పడినట్లు అయింది.

నూతనంగా ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా వినీత్ బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి అయింది. లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేస్తానని బాధ్యతలు చేపట్టిన ఆయన చిత్తశుద్ధితో పనిచేస్తూ సిబ్బందిని ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ ఆపరేషన్ చేయూతతో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. జిల్లాలో ఏడాది క్రితం విధుల్లో చేరిన ఆయన పాలనా వ్యవహారాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో సఫలమయ్యారు. గత ఏడాది జూలై 4న జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేట్టిన ఆయన ఏడాది వ్యవధిలో జిల్లాలో మావోయిస్టుల కార్యకలాపాలను నియంత్రిండంపై దృష్టి సారించారు. 77 మంది మావోయిస్టు నాయకులు, సభ్యులు, సానుభూతి పరులు అరెస్టయ్యారు. కీలకమైన దళ సభ్యులు, కొరియర్లు, మరో పది మంది లొంగిపోయారు. సానుభూతిపరులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ఆపరేషన్ చేయూతకు శ్రీకారం చుట్టారు. ప్రతీనెలా ప్రజా ఫిర్యాదులను నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని వినీత్ కొనసాగిస్తున్నారు. 2017 బ్యాచ్ కు చెందిన ఆయన మొదట భద్రాచలం ఏఎస్పీగా పనిచేశారు. 2021లో నిజామాబాద్‌కు బదిలీ అయి తిరిగి 2022లో జిల్లాకు అడిషనల్ ఎస్పీ (ఓఎస్డీగా)గా వచ్చారు. నాటి ఎస్పి సునీల్‌దత్ దిలీతో గతేడాది జూలై4న ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఆ వెంటనే వచ్చిన గోదావరి వరదల సమయంలో ముంపు బాధితులను రక్షించేందుకు తమ సిబ్బందితో పాటు ఇతర శాఖల అధికారుల సహకారంతో చేసిన కృషి సఫలమైంది. రాష్ట్రపతి, సీఎం కేసీఆర్ పర్యటనలు, భద్రాచలంలో శ్రీరామనవమి, ముక్కోటి ఉత్సవాల సందర్భంగా పలువురు ప్రముఖులు వచ్చినప్పుడు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి అన్ని వర్గాల ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. పోలీస్ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్న 200 మందికి ఉచితంగా శిక్షణ ఇప్పించి వారిని పోటీ పరీక్షలకు సిద్ధం చేశారు. ఈ ఏడాది కాలంలో విధి నిర్వహణలో తనకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**- సేవకుడు.. రక్షకుడు... అతనొక్కడే...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా డాక్టర్ వినీత్ బాధ్యతలు చేపట్టడం ప్రజల అదృష్టమనే చెప్పాలి. ఎందుకంటే ఆయన పోలీస్ అధికారి మాత్రమే కాదు వైద్యాధికారి కూడా... 2011లో డాక్టర్ వినీత్ ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ఆరు సంవత్సరాలు ప్రాక్టీస్ కూడా చేశారు. అయితే ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో ఐపీఎస్‌పై మక్కువ ఉండటంతో పోలీస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించాను. అయితే ప్రజా సేవకుడు... ప్రజలను రక్షించే వారు ఒక్కరే కావడంతో జిల్లాకు మంచి అధికారి వచ్చారంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన వృత్తి ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూనే తాను చదువుకున్న చదువుతో అప్పుడప్పుడు మారుమూల గిరిజన గ్రామాలకు వెళ్లినప్పుడు, ఎక్కడైనా హెల్త్ క్యాంపుల్లో పాల్గొన్నప్పుడు మాత్రం ఆయన తెల్ల కోటును గుర్తు చేసుకొని ప్రజలకు వైద్యం అందిస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. ఏంటి ఎస్పీ సార్ ఇంజక్షన్ చేస్తున్నారు... ఆయనకు వైద్యం కూడా తెలుసని ఇప్పటి వరకు సార్ గురించి తెలియని వారు నోరెళ్లబెట్టుకుంటున్నారు. ఎస్పీగా ఆయన అందిస్తున్న సేవలకు జిల్లా వాసులు అభినందనలు వెల్లువలు కురిపిస్తున్నారు.

**- సిబ్బంది సహకారం మరువలేనిది: ఎస్పీ వినీత్**

ఎస్పీగా బాధ్యతలుచేట్టిన తర్వాత నాపై మరింత బాధ్యత పెరిగింది. జిల్లాలో లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేసేందుకు ఉన్నతాధికారుల సూచనలు తూచా తప్పక పాటిస్తున్నాం. గత ఏడాది వచ్చిన గోదావరి వరదల సమయంలో బూర్గంపాడులోనే స్టే చేయాల్సి వచ్చింది. నాటుపడవలో ప్రజలు వస్తున్న సమయంలో ఓ ఇంటికి తగిలి పడవ బోల్తా పడింది. ప్రజలంతా ఇంటి పైకప్పును పట్టుకొని ఉండగా, ఆ సమయంలో మాకు సమాచారం రాగానే సిబ్బందితో కలిసి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాం. వారందరినీ కాపాడుకోగలిగాం. ఆ సమయంలో నాకు చాలా సంతృప్తిగా అనిపించింది. జిల్లాలో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనకు తెలియజేసేందుకు ప్రతీ వారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాం. నేరుగా తన కార్యాలయానికి వచ్చి తమ సమస్యను తెలిపేందుకు ఇబ్బందులు పడే వారికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. నేను బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి అయింది. సిబ్బంది సహకారం మరువలేనిది.



## ముగ్గురు శిశువులకు జన్మనిచ్చిన ఆదివాసీ మహిళ

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చిన అరుదైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భట్టిగూడెం గ్రామానికి చెందిన పొజ్జ అనే ఆదివాసీ మహిళ ప్రసవం కోసం ఈ నెల 2వ తేదీ ఆదివారం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చేరింది. పొజ్జను పరిశీలించిన వైద్యులు ప్రసవానికి సమయం ఉండడంతో ఆసుపత్రి వార్డులో ఉంచి చికిత్స అందించారు. కాగా .. బుధవారం పురిటి నొప్పులు రావడంతో వైద్యులు సుఖ ప్రసవం కోసం ప్రయత్నం చేశారు. పొజ్జ ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిందని శిశువులు ముగ్గురు ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి వైద్యులు తెలియజేశారు. అయితే పొజ్జకు ఇది 8వ ప్రసవం కావడం విశేషం. గతంలో ఏడు ప్రసవాలలో ఏడుగురు శిశువులకు జన్మనివ్వగా 8వ ప్రసవంలో ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్లకు జన్మనిచ్చింది. దీంతో ఐదుగురు మగపిల్లలు, ఐదుగురు ఆడపిల్లలకు జన్మనిచ్చి మొత్తంగా 10 మంది సంతానంను కలిగి ఉన్నట్లు పొజ్జ భర్త దేవా తెలియజేశారు.

## ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే మా లక్ష్యం

**- చల్మెడ విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మీనరసింహారావు**

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలో చలిమెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ చల్మెడ ఆనందరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాస్పిటల్ చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే తమ సంస్థ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల్లో ఎన్నో వేల వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో 3 రోజుల పాటు తమ సంస్థ వైద్యాధికారులు, సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి దాదాపు 6 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామంలో కొంత మంది బీపీ, షుగర్, గుండె, కంటి సంబంధిత వ్యాధులు, టీబీ వంటి రుగ్మతలతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి సర్జరీలు అవసరం ఉన్న వారిని తమ వాహనంలోనే ఆసుపత్రికి తీసుకెళ్లి సర్జరీలు చేసి తిరిగి ఇంటి వద్ద దించుతామన్నారు. చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా రొమ్ము క్యాన్సర్, గర్భసంచిలో గడ్డలు ఇలా ఎన్నో రకాలైన రుగ్మతలకు తాము సేవలు అందించామని తెలిపారు. అనంతరం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టలింగంపేట ఎంపిటిసి పెగ్గర్ల రమేష్, వేములవాడ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు కేసిరెడ్డి నర్సారెడ్డి, మాడిశెట్టి ఆనందం, ఉప్పులూటి గణేష్, మోతె నర్సయ్య, పాల నర్సయ్య, మంచె రమేష్, ముష్ఠం జీవన్‌గౌడ్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## మండల యాదవ సంఘం కొత్త పాలకవర్గానికి ఘన సత్కారం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గోగు మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షులు మోతె మహేష్ యాదవ్, దొంతుల చంద్రం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్‌లను బుధవారం మల్లాపూర్ యాదవ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతానికి అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఘనంగా సత్కరించిన యాదవ సంఘం సభ్యులకు మండల యాదవ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు భాస దేవరాజు యాదవ్, మసూరి తిరుపతి, దెబ్బ తిరుపతి, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి పోడు పట్టాలు రాలేదని ఆందోళనకు దిగిన పోడుదారులు



*చంద్రుగొండ, జూలై 5 - ప్రభాతవార్త:*
2001 కంటే ముందు పోడు భూములు సాగుచేసుకున్న తమకు పోడు పట్టాలివ్వాకుండా అధికార పార్టీకి చెందిన వారికే పోడు పట్టాలు ఇచ్చారని పలువురు పోడుదారులు ఆరోపిస్తూ బుధవారం రావికంపాడులో జరిగిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో గొడవకు దిగారు. బెండాలపాడు, రావికంపాడు, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన పోడు దారులకు ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు సమక్షంలో గొడవకు దిగారు. అధికార పార్టీకి చెందిన వారికి పోడు పట్టాలుఇప్పిస్తే మిగిలిన వారి



పరిస్థితి ఏంటని పోడదారులు ఎమ్మెల్యేను నిలదీశారు. పోడుదారులు గొడవ చేస్తుంటే ఎమ్మెల్యే వారిని అదుపు చేయండని పోలీసులను, నాయకులను ఆదేశించారు. పోడుదారులంతా ఒక్కసారిగా ఎమ్మెల్యే వద్దకు వస్తుంటే వారిని అదుపు చేయలేక ఒకరిద్దరికి పోడుపట్టాలిచ్చి అక్కడి నుంచి ఎమ్మెల్యే వెళ్లిపోయారు. కొందరు నాయకులు డబ్బులు తీసుకొని వారికి అనుకూలంగా ఉన్న వారికే పోడుపట్టాలిప్పించారని రావికంపాడుకు చెందిన పోడుదారుడు రామోజి ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన నాయకులు వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లు రాయించి పట్టాలు ఇప్పించారని బెండాలపాడుకు చెందిన ప్రభాకర్‌రావు ఆరోపించారు. ఇంత గొడవ జరగుతున్నా ఎమ్మెల్యే మాత్రం తనకు పట్టనట్లు వ్యవహరించి వెళ్లిపోయారు.

## పాత పద్దతిన ఆర్‌సీహెచ్‌పీ రోడ్ వెంబడి లారీలను బయటికి పంపించాలి



*కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త:*
పీవీకే 5 షాఫ్ట్ బంకర్ వద్ద లోడ్ అయిన లారీలను పాత పద్దతిన ఆర్‌సీహెచ్‌పీ రోడ్‌లో బయటికి పంపించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఏరియా జీఎం శాలెంరాజును కలిసి విన్నవించారు. పీవీకే 5 షాప్టుకు కార్మికులు డ్యూటీకి వెళ్లే మార్గం నుంచి బొగ్గు లోడ్ లారీలను డైవర్ట్ చేయడం జరుగుతుందని, దీనివల్ల రోడ్ యాకినసడెంట్‌లకు అవకాశం ఉందని అన్నారు. పాత పద్దతి ప్రకారమే బొగ్గు లోడ్ లారీలను ఆర్‌సీహెచ్‌పీ రోడ్ వెంబడి బయటకు పంపించేందుకు అనుమతించాలని జీఎంను కోరారు. ఈ కార్యకక్రమంలో చిలక రాజయ్య పాల్గొన్నారు.



# విస్తృతంగా వాహనాల తనిఖీ



*గుండాల, జులై 5 ప్రభాతవార్త :*
మండలంలోని గుండాల-రంగాపురం రహదారిపై ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. నక్సల్స్ కదలికలు ఉన్నాయన్న సమాచారమా కల్తీ విత్తనాల సమాచారమా ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉంది మండలంలో ఒక్కసారిగా పోలీసులు వాహనాల తనిఖీలు, గాలింపులు చేపట్టడంతో నక్సల్స్ కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు అలెర్ట్ అయ్యారని ప్రజలు భావిస్తున్నారు. అంతే కాకుండా ఇటీవలి కాలంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎరువులు, విత్తనాలు అమ్మే వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి కల్తి విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీచేసారు. కల్తి విత్తనాలు, ఎరువులు అమ్మినా కొన్నా చట్టరీత్యా నేరమని ఒక ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. అయితే వర్షాలు కురుస్తుండటంతో రైతన్నలు ఎరువులు, విత్తనాల కొనుగోళ్ళతో పంటలు వేసేందుకు సన్నద్ధం కావడంతో ఎవరైనా మండలంలో కల్తి ఎరువులు, విత్తనాలు అమ్ముతున్నారా అని ఆరాతీయడమే కాకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని సమాచారం.

## నేడు పోడు భూముల పట్టాలు పంపిణీ

*కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోడు భూముల లబ్ధిదారులకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గురువారం ఉదయం 7గంటలకు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపివో జివిఎస్ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని ఐదు పంచాయతీలలో 239 మంది లబ్ధిదారులు 608.20 ఎకరాలలో వివిధ పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కారు ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*
కారు ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం వద్ద బుధవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. గార్ల మండలం చిన్నతండాకు చెందిన సోమ్లా ఇల్లందు నుండి ఇంటికి వెళ్లుతుండగా ఖమ్మం నుంచి ఇల్లందు వైపు వెళ్లుతున్న కారు వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన సోమ్లా కు 108 ఇఎంటి బొల్లులింగమూర్తి, పైలెట్ పోతనబోయిన సుధాకర్‌రావు ప్రధమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలి

*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*
పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం అనంతోగు ఆశ్రమ పాఠశాలలో జరిగిన సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ.. పిఆర్‌సి కమిటిని వెంటనే నియమించాలని, ఇప్పటివరకు పెరిగిన ధరలకు అనుగుణంగా ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది జిపిఎఫ్ టిఎస్ జిఎల్ ఐసీ చెల్లింపులు మొత్తం ఆగిపోయి ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని బదిలీలు ప్రమోషన్లకు సంబంధించిన ప్రక్రియను చేపట్టి రాబోయే ఎన్నికల లోపు పూర్తి చేయాలని ఉపాధ్యాయకులకు సంబంధించిన హెల్త్ కార్డులు మంజూరు చేసి నగదు రహిత వైద్యం అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల కార్యదర్శి చాట్ల శ్రీనివాసరావు, ఆళ్లపల్లి ప్రధానోపాధ్యాయులు ముఖ్య వీరన్న, రామయ్య, వీరన్న, రామకృష్ణ, రామయ్య, మోహన్‌బాబు, వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో ప్రజాపంథా నాయకుడు మృతి



*దమ్మపేట, జూలై 5 ప్రభాతవార్త:*
మండలంలోని లింగాలపల్లి గ్రామానికి చెందిన ప్రజాపంథా నాయకుడు సరియం వసంతరావు గుండెపోటుతో మరణించారు. ఆయన మృతికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అమర్లపూడి రాము, దుర్గమ్మ, అమర్లపూడి శరత్, ఊకే అప్పారావు తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. భౌతిక కాయంపై పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. గత 14 సంవత్సరాలుగా ఆయన పార్టీకి ఎనలేని సేవలు అందించారని ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. వసంతరావు చిన్నవయసులోనే మరణించడం చాలా బాధాకరమని కుటుంబ సభ్యులకు పార్టీ తరపున సానుభూతిని తెలియజేస్తున్నట్లు రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆదినారాయణ, కీసరి వెంకటేష్, మడివి శ్రీను, వాడె గిరి, కాక వెంకటేష్, తెల్లం నాగేష్, కాకా రమేష్, సున్నం లక్ష్మి, జయ తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## నిర్మాణ పనులు ఆరు నెలల్లో పూర్తి చేయాలి



*కల్లూరు, జులై 05, ప్రభాతవార్త*
నిర్మాణ పనులు ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందించాలని పంచాయితీ రాజ్ ఈఈ రామచంద్రమౌళి అధికారులకు ఆదేశించారు. మండల పరిధిలోని లోకవరం వద్ద రూ. 79 లక్షలతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు మండలంలో సీసీ రోడ్లు, నూతన పంచాయితీ భవన నిర్మాణాలు, గ్రామ గ్రంథాలయాలు, పలు రకాల శాశ్వత నిర్మాణాలను ఆయన మండలంలో పరిశీలించి నిర్మాణాలను నాణ్యంగా నిర్మించాలని, పది కాలాల పాటు ఉండేలా నిర్మించాలని, నిర్మాణాల్లో తేడా వస్తే సహించేది లేదని గుత్తేదారులను హెచ్చరించారు. మండలంలో రూ. 15 కోట్లతో నిర్మిస్తున్న పనులను పరిశీలించారు. ఆయన వెంట డిఇ రాంబాబు, ఎఈ వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్‌లో వంగవీటి జయంతి వేడుకలు

*కల్లూరు, జులై 05, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో బుధవారం రాత్రి వంగవీటి మోహన్‌రంగ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన మల్లేశ్వరరావు, పెద్దబోయిన నారాయణరావు, పసుపులేటి నరేష్ గుప్త, బుర్రి లక్ష్మణరావు, పెద్దబోయిన సాయి, బుర్రి ఫణికుమార్, నీలం నాగరాజు, మైలాస్ వాసు, ఉప్పు లక్ష్మయ్య, సోడాబత్తుల చిన్న తదితరులు పాల్గొన్నారు.




# పోడు పట్టాల పంపిణీతో పోడు రైతులలో ఆనందం

-బంగారు తెలంగాణగా మార్చిన సీఎం కేసిఆర్ వెంట మనమందరం నడవాలి

-1593 మంది రైతులకు గాను, 4793 ఎకరాలకు సంబంధించిన పోడు పట్టాలు పంపిణీ చేసిన రేగా కాంతారావు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు గల ప్రాంగణం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పోడు భూముల పట్టాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని 11 గ్రామపంచాయతీలో చెందిన 1593 మంది రైతులకు గాను 4793 ఎకరాలకు సంబంధించిన పోడు భూముల పట్టాలను ప్రజాప్రతినిధులతో కలిసి వారి



చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ .. పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీతో ఇక గిరిజనులకే పోడు భూములపై పూర్తి హక్కులు లభించాయని ఆయన అన్నారు. బిక్కు బిక్కుమంటూ పంట పండించే దుస్థితి దూరమైందని అన్నారు. పట్టాల పంపిణీతో యజమానులుగా మారిన గిరిజనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ధైర్యంగా పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కలిగిన ఆనందం, ప్రస్తుతం గిరిజన రైతులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో అంతే సంతోషం కలిగిందని అన్నారు. పట్టాల పంపిణీతో రైతు బంధు, రైతు బీమా బ్యాంకు ద్వారా వచ్చే లోన్‌లు పొందవచ్చునని తెలిపారు. పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు లబ్ధి చేకూర్చాలనే తపనతో సీఎం కేసిఆర్ పట్టాలు పంపిణీ చేపట్టారని అన్నారు. పోడు భూములలో వ్యవసాయం సాగు చేసుకుంటున్న గిరిజనులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పట్టాలను అందజేస్తున్నామని తెలిపారు. పోడు పట్టాల పంపిణీ చేసి గిరిజనులకు దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత సీఎం కేసిఆర్‌దేనని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. రైతులకు పట్టాలివ్వడంతో పాటు కేసులు ఎత్తేస్తామని రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ కూడా సరఫరా చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్ నుండి అశ్వారావుపేట ప్రధానంగా ఉన్న పోడు భూముల సమస్యలపై నాడు సీఎం కేసిఆర్ మాట ఇచ్చారని, పోడు భూములు పట్టాలిచ్చి మాట నిలబెట్టుకున్నాడని ఆయన అన్నారు. ఆదివాసీల ఆరాధ్యదైవం కొమురం భీం ఆనాడు జల్ జంగిల్ జమీన్ కోసం పోరాటం చేయగా తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసిఆర్ కొమురం భీమం ఆశయాలను నెరవేస్తున్నారని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసిఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆదివాసీ పండుగలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

## గోదావరిలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామసమీపంలో గోదావరి నదిలో స్నేహితులతో స్నానం చేస్తూ మంగళవారం గల్లంతైన కంగాల సాగర్ (22) అనే యువకుడి మృతదేహం బుధవారం లభ్యమైంది. మండల పరిధిలోని రామారావుపేట గ్రామానికి చెందిన కంగాల సాగర్ అనే యువకుడు మరో ఐదుగురు స్నేహితులతో కలిసి గోదావరిలో సరదాగా ఈత కొట్టడానికి అని వెళ్ళి నదిలో లోతును అంచనా వేయలేక కంగాల సాగర్ నీటిలో గల్లంతయ్యారు. అతని ఆచూకీ కోసం దుమ్ముగూడెం పోలీసులు,స్థానిక జాలర్లు, ఫైర్ సిబ్బంది మంగళవారం నుండి గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం మధ్యాహ్నం కంగాల సాగర్ మృతదేహం గోదావరి నదిలో లభ్యమైంది. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని బండారు గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7 తరగతులు చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉచిత నోట్ పుస్తకాలను పాఠశాల హెచ్.ఎం.బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం.బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం ఆనందించదగ్గ విషయమని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహంతో చదువుల్లో రాణించాలని ఆయన అన్నారు. పాఠశాలలో చదువుతున్న 1వ నుండి 5వ తరగతి విద్యార్థులకు కూడా నోట్ పుస్తకాలు ప్రభుత్వం అందిస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని వచ్చే ఏడాది నుండి ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు కూడా ఉచితంగా నోట్ పుస్తకాలు అందించాలని ఆయన విద్యాశాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ.వీ.సీతారాం, టీ.వంశీమోహన్, ఎం.సరోజిని, ఆయా తిరుపతమ్మ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి రూ.3,21,116 విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీషిరిడి సాయిబాబా వారి ఆలయానికి భారీ విరాళం అందింది. సాయిబాబా ఆలయంలో శాశ్వత అన్నదా నానికి అబ్బినేని రామ చంద్రారావు, అనసూయల జ్ఞాపకార్థం పొట్లూరి వెంకటేశ్వర్లప్రసాద్‌ల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులైన వడ్లమూరి సింధు, వినయ్‌కుమార్ దంపతులు ఉద్యోగరీత్యా అమెరికాలో ఉంటున్న వీరు రూ.3,21,116 లను ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తికి అందించారు. వీరితో పాటు ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, ఆలయ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గతంలో వీరు అందించిన రూ.7,80,000లకు గాను ఇప్పుడు ఇచ్చిన విరాళం కూడా కలిపి ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో మూడవ గురువారం జరుగు అన్నదాన కార్యక్రమానికి దీనిపై వచ్చు బ్యాంకు వడ్డీని వినియోగించాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

-పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

-బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వమున్న ప్రతి కార్యకర్తలకు ప్రమాద భీమా

-ప్రమాద భీమా చెక్కులను బాధితులకు అందజేసిన ప్రభుత్వ విప్ రేగా

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు ప్రాంగణం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం మండలానికి చెందిన సున్నం నాగేశ్వరరావు, బర్ల వీరయ్యలు, బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందిన వారు కావడంతో కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఈఆర్ఎస్ పార్టీ తరుపున ఒక్కొక్కకుటుంబానికి రూ.2లక్షలు చొప్పున రూ.4లక్షలు విలువ గల చెక్కులు రేగా కాంతారావు చేతులమీదుగా పంపిణీ చేశారు. సీఎం కేసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావులకు చెక్కు మంజూరు చేసినందుకు బాధిత కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తండ్రి కళ నేరవేర్చిన తనయుడు

చర్ల ప్రభాతవార్త:



సీఏలో ఉత్తర్ణత సాధించిన విద్యార్థులు అరుదుగా ఉంటారు. తండ్రి కళ నెరవేర్చిన తనయుడు ఘనతను కునులారా తిలకించుదామని అనుకున్న తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో కుమారుడు కంట కన్నీరు పెట్టుకున్నాడు. ఈ ప్రాంతంలో మం వ్యాపారవేత్తగా రాజకీయ నాయకుడిగా పలువురికి సేవలందించిన నక్కబోయిన శ్రీను మండల ప్రజలకు సుపరిచితుడు కావడం విశేషం. సీఏ ఫలితాలలో ప్రతిభ చాటిన విద్యార్థిని పలువురు అభినందించారు. అభినందించిన వారిలో నల్లపు దుర్గాప్రసాద్ చీమలమర్రి మురళీ షేక్ షాజహాన్ దొడ్డి తాతారావు ఎడారి భూపతి, జవ్వాది రవి, రాహుల్ విజ్ఞాన్ పూర్వ విద్యార్థి కావడంతో పాఠశాల వ్యవస్థాపకులు డిఎన్ కుమార్, ప్రిన్సిపాల్ వర్మ, టిఆర్ఎస్ నాయకులు సోయం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఐటిడిఏ అధికారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చింతగుప్ప గ్రామపంచాయతీలో ఉన్న తోగ్గూడెం గిరిజన పరిషత్ ప్రాథమిక పాఠశాలను భద్రాచలం ఐటిడిఏ ఎస్బీ ఆర్‌పీ వెంకటరత్నం బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ .. చతుర్వేద ప్రక్రియ, లిజనింగ్, స్పీకింగ్, రీడింగ్, రైటింగ్ తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు ప్రతి రోజుల పాఠశాలకు హాజరయ్యేలా వారి కనీస సామర్థ్యం రోజువారీగా పరీక్షించాలని మధ్యాహ్న భోజనం నాణ్యతతో విద్యార్థులకు అందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల హెచ్ఎం బీ.రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే పోడు పట్టాలు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య చేతులమీదుగా దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గురువారం పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని బీ.కొత్తగూడెం, సింగవరం, పాతమారేడుబాక, నారాయణరావుపేట, లచ్చిగూడెం, మారాయిగూడెం, కొత్తపల్లి, రామచంద్రునిపేట, రామారావుపేట, తదితర గ్రామపంచాయతీలలో మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల సమయంలో స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా పోడు భూములకు పట్టా పాస్‌బుక్ పంపిణీ కార్యక్రమంజరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సీఆర్ఆర్ఎఫ్ నుండి ఆర్థిక చేయూత కల్పించిన పొదెం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఓ నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్‌గాంధీ ప్రోత్సాహకంతో భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సిఫార్సు మేరకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఐఎన్‌టీయూసీ రాష్ట్ర విభాగ నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## అవినీతి,అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### అడిషనల్ డిఆర్‌డివో శిరీష

*కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను పటిష్టంగా నిర్వహించి అడిగిన ప్రతి కూలీకి చేతి నిండా పని కల్పించి ఆదుకోవాలని అడిషనల్ డిఆర్‌డివో శిరిష,ఎంపిపి బానోత్ సునీత,జడ్‌పి సూపరిండెంట్ పివిఎస్ఎన్ గుప్తా,ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి ,ఎంపివో జివిఎస్,ఏపివో అద్దంకి శ్రీరాణి కోరారు.ఉపాధి హామీ పథకం మండల 14వ, సామాజిక తనిఖీ ప్రజా వేదికను బుధవారం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించారు.1 డిసెంబర్ 2019 నుండి 31 మార్చి 2023 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ



బృందం జూన్ 19 నుండి జూలై 4 వరకు నిర్వహించిన తనిఖీ నివేదికను ప్రజా వేదికలో



సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.పథకం అమలులో అవినీతి,అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్‌లు,సిబ్బందిని హెచ్చరించారు.ప్రభుత్వ ఆశయం...పేదలు,కూలీల ఆకాంక్షలను నేరవేర్చాలని అన్నారు.కూలీలకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చి పేదరికాన్ని నిర్మూలించాలని కోరారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు.కాగా గతనాలుగు ఏళ్ల క్రితం నిర్మించిన స్మశాన వాటికల నిర్మాణ బిల్లులు నేటికి చెల్లించకపోవడం పట్ల పింజరమడుగు ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య,మద్దులపల్లి ఎంపిటిసి గుగులోత్ గబ్రునాయక్,ఆర్‌కెపురం సర్పంచ్ జర్పల రామారావు తదితరులు ఆవేదన వ్యక్తం



చేశారు.ఒక దశలో ఆగ్రహాన్ని కూడా వ్యక్తం చేశారు.తక్షణమే అట్టి బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్‌పవన్ కుమార్,విజిలెన్స్ విభాగం సూపరిండెంట్ శాస్త్రి,సోషల్ ఆడిట్ ఎస్‌టిఎం అజయ్, సర్పంచ్ అజ్మీరా అర్జున్,ఎస్‌సిఆర్‌పి రమేష్, అంబుడ్స్‌మెన్ రమేష్,డిఆర్‌పి, పంచాయతీ కార్యదర్శులు గుగులోత్ నెహ్రూ,బి, రవికుమార్, భూక్యా వెంకటేష్,కోటేశ్వరావు, సురేష్,రవి, రాజేష్,అనురాధ,విజయ,పార్వతి,కామేపల్లి పంచాయతీ పాలకవర్గ సభ్యులు రాయల లక్ష్మణ్ రావు,ఎఫ్ఏలు రాంబాబు,కమల, మంజుల, వెంకటనర్సయ్య,మాన్‌సింగ్,కృష్ణ,ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజలు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.




## 'బయోమెట్రిక్' ను ఉపసంహరించుకోవాలి

### -వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన



*మధిర,జూలై5ప్రభాతవార్త*

వైద్యఆరోగ్యశాఖ సిబ్బందికి బయోమెట్రిక్ యాప్ ద్వారా 'ముఖ గుర్తింపు'తో హాజరు విధానాన్ని అమలుచేస్తున్న యోచనను ఉపసంహరించాలని కోరుతూ మాటురుపేట,దెందుకూరు పిహెచ్‌సిల వైద్యసిబ్బంది బుధవారం నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేసారు. ఆరోగ్యకేంద్రాల వద్ద చేపట్టిన ఈకార్యక్రమంలో టిఎస్‌ఆర్‌కెవి హెచ్1 యూనియన్ నాయకులు విజయకుమారి,సుబ్బలక్ష్మి,లంకాకొండయ్య, సందీప్,శివ,కిరణ్,భాస్కర్‌రావు తదితరులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సేవలను అందించే సిబ్బంది ఈవిధానం ద్వారా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదన్నారు. తక్షణమే ఈవిధానాన్ని ఉన్నతాధికారులు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్‌చేసారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మధిర,జూలై5ప్రభాతవార్త*

మధిర పట్టణంలోని జిలుగుమాడు సబ్‌స్టేషన్‌పరిధిలోని మధిర 2టౌన్ ఏరియాలో 11కెవి సబ్‌స్టేషన్‌లో లైన్ మరమ్మత్తులు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం ఉ.8గం.ల నుండి మధ్యాహ్నం 2.గం.ల వరకు వైరారోడ్,బస్‌డిపోరోడ్, సుందరయ్యనగర్,రాజీవ్‌నగర్,బంజారాకాలనీ, శ్రీనగర్‌కాలనీ, హనుమాన్‌కాలనీ,ఎన్జీవో కాలనీలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఎఇ ఎస్.అనిల్‌కుమార్ తెలిపారు.

# వారం రోజుల్లో పనులు పూర్తిగావించాలి

## అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి: మంత్రి జగదీష్‌రెడ్డి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

నూతన సమీకృత కలెక్టరేట్ పనుల్లో ఎక్కడా కూడా రాజీ పడకుండా పనుల్లో మరింత వేగం పెంచాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డి సంబంధిత అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్‌తో కలిసి పట్టణంలోని కుడకుడలో నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుందరీకరణలో భాగంగా గ్రీనరీ ఎక్కువగా ఉండాలని, ప్రారంభోత్సవం అనంతరం సభా ప్రాంగణం స్థల పరిశీలన చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్‌లోని అన్ని గదులను శాఖల వారీగా జరుగుతున్న పనులను, చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. చేపడుతున్న పనుల్లో ఎక్కడా కూడా రాజీ పడకుండా అన్ని పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కాంపౌండ్ వాల్, రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని, వర్కర్లను పెంచి అన్ని పనులను త్వరలో పూర్తి అయ్యేలా చూడాలని త్వరలో సీఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకునేలా సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని, ఎక్కడ కూడా పనుల్లో జాప్యం లేకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఈ నర్సింహానాయక్, డిఆర్‌ఓ రాజేంద్రకుమార్, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి, తహసీల్దార్ వెంకన్న, గుత్తేదారులు, జడ్పీటీసి జీడి భిక్షం, ఎంపిపి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులను పర్మినెంట్‌చేయాలి



*మధిర,జూలై5ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని కోరుతూ రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపులో బాగంగా బుధవారం మండలంలోని గ్రామపంచాయతీల కార్మికులు ఎంపిడివో సిలార్‌సాహెబ్‌కు సమ్మెనోటీస్ ఇచ్చారు. ఈసందర్భంగా సిఐటియు రాష్ట్రనాయకుడు శీలంనర్సింహారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళనుండి విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్‌చేయాలని, వీరికోసం ప్రభుత్వం బడ్జెట్‌లోప్రత్యేక నిధులను కేటాయించాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన కనీస బేసిక్ రూ.19వేలను వేతనంగా చెల్లించాలని డిమాండ్‌చేసారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్ళినా ప్రభుత్వం స్పందించని కారణంగా గురువారం నుండి సమ్మెలోకి దిగనున్నారన్నారు. 17డిమాండ్లతో కూడిన సమ్మెనోటీస్‌ను ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేసారు. నాయకులు పడకంటిమురళి, పంచాయితీ కార్మికులు రామకృష్ణారెడ్డి,చింతలశేషగిరిరావు,పుల్లయ్య,అల్లాభక్షి,విక్రం పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : రవి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 4 ప్రభాతవార్త*

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బిఆర్ఎస్ ప్రభుత్వం బలోపేతం చేసిందని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అందజేసిన ఉచిత నోట్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నోటు పుస్తకాలు అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థు లు నోటు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ దొంగరి మంగమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల ఉదయశ్రీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్‌రావు, ఉపేందర్, దీనారాణి, శేషగిరి, సుజాత, అన్వేష, వసంతరావు, అశోక్‌కుమార్, మునీ న్నబేగం, నాగేశ్వరరావు, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనాలు పెంచాలి

*మఠంపల్లి జూలై 4 ప్రభాతవార్త*

ఎన్నో సంవత్సరాలుగా గ్రామ పంచాయితీలలో కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న సిబ్బందిని వెంటనే పర్మనెంట్ చేయాలని, జివో నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని మంగళవారం మండలవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న సిబ్బంది ఎంపిడివో కార్యాలయంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ఆధ్వర్యంలోకార్యాలయ అధికారికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయినప్పటికీ గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన 500 మంది జనాభాకు ఒక కార్మికుడిని నియమించి పనులు చేయిస్తున్నారని, ప్రతి సంవత్సరం జనాభా పెరుగుతుందని దీంతో ప్రతి గ్రామపంచాయితీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్మికులను నియమించాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అదనంగా గ్రామపంచాయితీలలో పని చేస్తున్న కార్మికులను పంచాయితీ కార్మికులుగా గుర్తించి అందరికీ సమానంగా వేతనాలు

## కొమరయ్య ఆశయాలను భావితరాలకు తెలిసేలా చేద్దాం

*మునుగోడు ,ప్రభాతవార్త*

భూమి కోసం భుక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలు భావితరాలకు తెలిసేలా ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటా నికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నైజాం తొత్తులైన విస్నూరు రామచంద్రారెడ్డి దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య అమరత్వం తెలంగాణ విముక్తికి నాంది పలికిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేశారన్నారు. భూస్వాములను, దేశ్‌ముఖ్‌లను గ్రామాల నుడి తరిమికొట్టడం జరిగిందన్నారు. దొడ్డి కొమరయ్య స్పూర్తితో ప్రజా ఉద్యమాలను ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా, దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొలుగూరి నర్సింహ, చాపల శ్రీను, గుంజ రామచంద్రం, ఏ తిరుపాటి వెంకటేశ్వర్లు, దుబ్బ వెంకన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి బండారు శంకర్, మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాష్, కొండ అంజయ్య, బండారి శ్రీను, బజారీ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులుచిరంజీవి, మార్కెట్ హమాలీ కార్మికులు బి.లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




# 1316 మంది గిరిజన రైతులకు పోడు పట్టాలు మంజూరు

## 7న పాల్వంచలో పోడు పట్టాలు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

పాల్వంచ, జూలై 5 - (ప్రభాతవార్త): పాల్వంచ మండలంలోని 1316 మంది గిరిజన పోడు రైతులకు పోడు పట్టాలు మంజూరు అయ్యాయని, 9 పంచాయతీలకు సంబంధించిన 374 మంది గిరిజన రైతులకు ఈ నెల 7వ తేదీన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మొత్తం 1316 మంది గిరిజన రైతులకు 5506 ఎకరాలకు పోడు పట్టాలు మంజూరు అయ్యాయన్నారు. వీరిలో మంగళవారం 889 మంది రైతులకు ఉల్వనూరు గ్రామంలో వనమా



పంపిణీ చేశారన్నారు. 7వ తేదీన ఉదయం 9 గంటలకు పాల్వంచ పాత ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో కోడిపుంజుల వాగు, తోగ్గూడెం, దంతెలబోర, పునుకుల, ప్రభాత్‌నగర్, సూరారం, రంగాపురం, బసవతారక కాలనీ, యానంబైలు పంచాయతీల్లోని గిరిజన రైతులకు వనమా పంపిణీ చేయనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పారావు, ఎంపీవో నారాయణ, ఉపాధి హామీ ఏపీవో రంగా, ఎంపీటీసీలు ఉండ్రాతి రవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బండిసంజయ్‌ని అధ్యక్ష పదవి నుంచి తొలగించడం హేయమైన చర్య

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 5 - (ప్రభాతవార్త):




బీజేపీ పార్టీ బండిసంజయ్‌ని అకస్మాత్తుగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించడం హేయమైన చర్య అని మున్నూరుకాపు సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బండి సంజయ్‌ని బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన నాటి నుంచే రాష్ట్రంలోనే అనేక ప్రజా సమస్యలపైన, యువతకు, ఉద్యోగులపైన, విద్యార్థి సమస్యలపైన ప్రభుత్వంపై పోరాటం చేసి జైలుకు వెళ్లినటువంటి ఘనత కలిగిన మున్నూరుకాపు ముద్దు బిడ్డ అని, రాష్ట్రంలో అట్టడుగున ఉన్న బీజేపీ పార్టీని ఎంత కష్టపడి గ్రామస్థాయి నుంచే రాష్ట్ర స్థాయి వరకు శిఖరాగ్రస్థాయికి గుర్తింపు తెచ్చిన బండి సంజయ్‌ని కరివేపాకులా వాడుకొని ఈ సమయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా తొలగించడం అన్యాయమన్నారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పదవులను త్యాగం చేసి అటవీ హక్కు చట్టాన్ని సాధించడం కమ్యూనిస్టులే

కొత్తగూడెం టౌన్, జూలై 5 - (ప్రభాతవార్త): క్యాబినెట్ పదవులు ఇస్తాం ప్రభుత్వంలో చేరండని అప్పటి యూపీఏ ప్రభుత్వం ఆహ్వానం పలికినా మాకు పదవులొద్దు అటవీ హక్కు చట్టం, గ్రామీణ ఉపాధి హామీ చట్టం కావాలని తమ పదవులను త్యాగం చేసి పేదల ఈ చట్టాలను సాధించి పెట్టిందని కమ్యూనిస్టులేనని, ఈ చట్టానికి లోబడే రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాల పంపిణీ ప్రక్రియ చేపట్టిందనే విషయాన్ని గొప్పలు చెప్పుకునే నాయకఉలు తెలుసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. శేషగిరిభవన్‌లో బుధవారం జరిగిన పోడుదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టుల పోరాటంలేకుంటే పేదోడి చేతిలో భూమే ఉండేదికాదన్నారు. గడిచిన పదేళ్లలో ఎన్నో నిర్భంధాలు ఎదుర్కొని ప్రతిఘటన ఉద్యమాలు కొనసాగిస్తూ భూమిని కాపాడుకుంటూ వస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న 1.60 ఎకరాలకు హక్కు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని అన్నారు. శిఖం భూములు, కోర్టు కేసులు సాకుగా చూపుతు రెండ లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాల జారీని నిరాకరిస్తున్నారని, గిరిజన, గిరిజనేతర పేదలను భూముల నుంచి దూరం చేసే చర్యలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, కాటూరి రాము, ఈసం కన్నయ్య, కుంజా రాందాస్, పెద్ద నారాయణ, పర్సా పట్టాభి, బొమ్మల సురేష్, గోగ్గెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# జీఎంను కలిసిన బీఎంఎస్ నాయకులు

కొత్తగూడెం, జూలై 5 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియాజీఎంగా బాధ్యతలు చేపట్టిన శాలెంరాజును బీఎంఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. కార్మిక సమస్యలు, కార్మిక వాడల్లో పారిశుధ్యం, వాటర్ సప్లై చేయాలని కోరారు. అదే విధంగా నావారిని శాలువ తోటి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నాయక్, మల్లంపాటి ప్రభాకర్, పవన్‌కుమార్, మొగిలిపాక రవి, నర్సింగరావు, ఆంజనేయులు, కే.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, ఆబీద్, ప్రేమ్, కుమారస్వామి, సతీష్‌రెడ్డిలు పాల్గొన్నారు.



# గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

## - ఎంపీటీసీ కొల్లు పద్మ

లక్ష్మీదేవిపల్లి, జూలై 5 - (ప్రభాతవార్త):



గర్భిణీలు, బాలింతలు తప్పక పౌష్టికాహారం తీసుకోవాలని శ్రీనగర్‌కాలనీ ఎంపీటీసీ కొల్లు పద్మ అన్నారు. మండలంలోని శ్రీనగర్ పంచాయతీలో ఉన్న శ్రీనగర్, ఇందిరానగర్, సాయినగర్ అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లల తల్లిదండ్రులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణీల కోసం బిడ్డ కడుపులో పడ్డ దగనగర నుంచి అంగన్‌వాడీ సెంటర్‌లో రోజు గుడ్డు, పాలు, ఆకుకూరలు పప్పుతో కమ్మని భోజనం పెట్టి అమ్మాయి పుడితే రూ.13 వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు కేసీఆర్ కిట్ ఇచ్చి మళ్లీ పిల్లలకు మూడో సంవత్సరం రాగానే తల్లి ఒడి మరువక ముందే అంగన్‌వాడీ సెంటర్‌కి తీసుకొచ్చి చక్కని ఆహారం పెడుతున్నారన్నారు. సీడీపీవో కనకదుర్గ, టీచర్లు పుష్ప, అంజలి, చిన్నాదేవి, ఆయామ్మలు మణి, పద్మ, మల్లమ్మ, పిల్లలు పాల్గొన్నారు.

# జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

పాల్వంచ, జూలై 5 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు విద్య, వైద్యం, ఉపాధి ఈ మూడు రంగాలు సమృద్ధిగా ప్రజలకు అందుబాటులో ఉంటే ప్రజల జీవన విధానం ఎంతో మెరుగ్గా ఉంటుంది. తద్వారా ఆ ప్రాంతం ఎంతో బాగుంటుందనే ఉద్దేశంతో గత సంవత్సరంన్నర కాలం క్రితం కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతంలో జీఎస్ఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఈ మూడు రంగాల్లో చేయూతనందిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పాల్వంచ పట్టణంలో గత సంవత్సరం రెజీనా కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి పాల్వంచ పట్టణ మండల ప్రజలకు 4 వేల మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఏడాది కేటీపీఎస్ కాలనీలో కేటీపీఎస్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు, ఇంజనీర్లకు, మీడియా వారికి మరొక మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి 3500 మందికి పైగా ఉచిత వైద్య



పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ రెండు హెల్త్ క్యాంపుల్లో పాల్వంచ పట్టణంలో, మండలంలో ఉన్నటువంటి అందరికీ వైద్య పరీక్షలు అందలేదనే ఉద్దేశంతో పాల్వంచ పట్టణ, మండలాల్లో గడప గడపకు వైద్యం అందాలనే ఉద్దేశంతో జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత నెల రోజులుగా పాల్వంచ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో మొబైల్ హెల్త్ క్లినిక్ ద్వారా వివిధ రకాల డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎక్స్ రే టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులతో వారి గ్రామంలో వారి వద్దకే వెళ్లి హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి కావాల్సినటువంటి వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో పాల్వంచ పట్టణంలోని నెహ్రూనగర్, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీ, తెలంగాణ నగర్ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నెహ్రూనగర్‌లోని రాతి చెరువు కట్ట పక్కన హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యనకరమంలో పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్, జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు పిట్టల సంపత్ కుమార్, సంగ్లోత్ రంజిత్, జూపల్లి దుర్గాప్రసాద్, కాల్వ ప్రసాద్, జంగం వినోద్, యాదాల ఆనందరావు, గద్దం విజయ్, కొట్టే రవి తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాలిచ్చి గిరిజన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం

**- పోడు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*సుజాతనగర్, జూలై 5 - ప్రభాతవార్త:* పోడు పట్టాలిచ్చి గిరిజన ప్రజల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాన్ని ఆయన నెరవేరనచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పోడు పట్టాలు పొందిన ప్రతీ రైతుకు రైతుబంధు, రైతుబీమా వర్తిస్తుందని అన్నారు. సుజాతనగర్ సెంటర్ నుంచి భారీ ర్యాలీతో ఎమ్మెల్యే వనమాకు ఘన స్వాగతం పలికారు. మండలంలో మొత్తం వెయ్యి మందికి గిరిజన ప్రజలకు పోడు పట్టాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా విజయలక్ష్మీ, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం తులసిరెడినడ, ఎంపీటీసీలు బత్తుల మానస, పెద్దమళ్ల శోభారాణి, మూడ్ గణేష్, కో ఆప్షన్ మెంబర్లు మీరాబి, సర్పంచ్‌లు రవి, కృష్ణచైతన్య, హీరాని, హాతీరాం, గంగ, సుజాత, లలిత, సీత, రాందాస్, సాంబయ్య, చంద్రకళ, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ పెద్దమళ్ల నరేంద్రప్రసాద్, శ్యాంసుందర్‌రెడ్డి, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## నెహ్రునగర్‌లో వైద్యశిబిరం

*పాల్వంచ, జూలై 5 - ప్రభాతవార్త:*



మండలంలోని నెహ్రునగర్, రాతిచెరువు కట్ట వద్ద జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్లీనిక్ ద్వారా మినీ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించారు. ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## కాంట్రాక్టు కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

*కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త:*



కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సందర్శించారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని హెడ్డాఫీస్ ఎదుట చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ధర్నాను సందర్శించి వారితో మాట్లాడారు. మీకు అన్ని విధాలా సహకరిస్తానని, అవసరమైతే సింగరేణి వాళ్లతో కూడా మాట్లాడి మీ సమస్యకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ దీక్షా శిబిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ పాల్గొన్నారు.


## జీఎం పర్సనల్‌కు సన్మానం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 5 - ప్రభాతవార్త:* బీఆర్ఎస్, మాలమహానాడు రాష్ట్ర నాయకుడు మధుసూధన్‌రావు (చిన్ని) ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ నాయకులు, మాలమహానాడు నాయకులు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సింగరేణి జీఎం పర్సనల్ హనుమంతరావు, ఎస్ఓటు డైరెక్టర్ మురళీధర్‌రావులను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. వారిని సన్మానించి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, జాన్సన్ సుధాకర్, వెంకట్‌రెడినడ, కూరపాటి రవీందర్, నాగేందర్‌లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల పోరాటంలో బీఎస్పీ భాగమవుతుంది

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త:*



సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తూ తమ న్యాయమైన హక్కుల కోసం నిరసన చేపట్టిన కాంట్రాక్టు కార్మికుల హక్కుల న్యాయమైన పోరాటానికి బీఎస్పీ పూర్తిస్థాయి మద్దతుని ఇస్తుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బుధవారం కాంట్రాక్టు కార్మికులు నిర్వహిస్తున్న రిలే దీక్షలకు మద్దతు తెలిపారు. భవిష్యత్తులో వాళ్ల చేసే ప్రతీ పోరాటాంలో భాగమవుతుందని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేని యాజమాన్యం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2018 సంవత్సరంలో సీఎం కేసీఆర్ అనేక సందర్భాల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగి ఉండదని, అందరినీ పర్మినెంట్ చేస్తామని అన్నారు. గంధం మల్లికార్జున్‌రావు, జర్పుల కల్యాణ్, గుగులోత్ రాహుల్, తుమ్మ వంశీలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

*చుంచుపల్లి, జూలై 5 - ప్రభాతవార్త:* రామాంజనేయకాలనీ పంచాయతీ సెక్రటరీ ప్రజల పట్ల ప్రవర్తిస్తున్న తీరు, కార్యాలయానికి వచ్చే వారితో ఆయన దురుసుగా ప్రవర్తించి పరూష పదజాలంతో మాట్లాడుతున్నాడని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు, వార్డు మెంబర్లు చేసిన ఫిర్యాదు మేరకు సర్పంచ్, వార్డు మెంబర్లు ఎంపీవోకు ఫిర్యాదు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. గత పది రోజుల క్రితం పంచాయతీ సెక్రటరీ తీరుపై తాము ఫిర్యాదు చేశామని, ఆయన ప్రవర్తన మార్చుకోవడం లేదంటూ గ్రామస్తులంతా ఎంపీవోకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.






## గెస్ట్ లెక్చరర్లకు న్యాయం చేయాలని విప్‌కు విజ్ఞప్తి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 5 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొత్తగూడెంలోని మహిళా జూనియర్ కాలేజీలో గత నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు న్యాయం చేయాలని, ఈ ఏడాది కూడా ఎటువంటి ఇంటర్వ్యూలు లేకుండా తమను రెన్యువల్ చేయాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావును కోరారు. ఈ మేరకు బుధవారం సింగరేణి ఉమెన్స్ కాలేజీ లెక్చరర్లు మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. వెంటనే విప్ స్పందించి డైరెక్టర్ (పా)తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే ఈ ఏడాది కూడా వారిని రెన్యువల్ చేయాలని, ఎటువంటి ఇంటర్వ్యూలు లేకుండా చూడాలని చెప్పారు. డైరెక్టర్ (పా) సానుకూలంగా స్పందించి వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ను కలిసిన వారిలో జూనియర్ కాలేజీ లెక్చరర్లు రాజేశ్వరి, నందిని, సునీత, అరుణకుమారిలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి: డీఎస్పీ

*కొత్తగూడెం క్రైం, జూలై 5 - ప్రభాతవార్త:*




రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. వన్‌టౌన్ సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతీ ఒక్క రౌడీ షీటర్ తమ పరిధిలోని ప్రాంతాల్లో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఘర్షణలకు దూరంగా ఉండాలని, సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగించివదనదని, ఎలాంటి గొడవలు తలదూర్చవద్దని అన్నారు.

## బీసీలకు 50 శాతం సీట్లు ఇవ్వాలి: ఎడవల్లి

*కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త:* వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం సీట్లు ఇవ్వాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కీష్ణ అన్నారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యకు వినతి పత్రం అందజేశారు. జూబ్లిహిల్స్‌లోని మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యకు ఓబీసీ టీమ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ కృష్ణ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చి రాబోయే ఎన్నికల్లో బీసీలకు అవకాశం కల్పించాలని, 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చేలా చూడాలని కోరారు.



# కళ్యాణలక్ష్మి పేదింటి ఆడపడుచులకు గొప్పవరం



అశ్వాపురం,జులై04,ప్రభాతవార్త.

రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు గొప్ప వరమని ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పేర్కొన్నారు.బుధవారం మొండికుంటలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 26మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ పథకం పేదప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని,రాష్ట్రవ్యాప్తంగా నేటివరకు 13లక్షల మంది లబ్ది పొందారని తెలిపారు.పేదింటి ఆడపడుచుకు వివాహం జరిగినప్పుడు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లక్షరూపాయలు,గర్భందాల్చితే అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పోషకాహారం,ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కాన్పు,కేసీఆర్ కిట్టుతో పాటు అమ్మాయి పుడితే 13వేలు,అబ్బాయి పుడితే 12వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు.పథకం ద్వారా పేదప్రజల పెండ్లిళ్ళ భారం తగ్గినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పీసీటీ సూదిరెడ్డి సులక్షణ,వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,తహశీల్దార్ ఎం.ఎ రాజు, ఎంపీడీఓ వరప్రసాద్,ఎంపీఓ శ్రీనివాస్, ఆర్ఐలు రాజేశ్వరరావు,నాగమణి లబ్దిదారులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన నర్సాపురం సర్పంచ్ శివరామకృష్ణ

**-శివరామకృష్ణను ఆసుపత్రిలో పరామర్శించిన డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ వర్సా శివరామకృష్ణ అపెండిక్స్ తో బాధపడుతూ ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా.తెల్లం వెంకట్రావు సర్పంచ్ శివరామకృష్ణను బుధవారం పరామర్శించారు. కిమ్స్ ఆసుపత్రిలో శివరామకృష్ణకు అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు ధైర్యం చెప్పారు.

## పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీరయ్య

చర్ల, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య చర్ల మండలం కలివేరు గ్రామంలో అర్హులైన పోడు భూములు సాగు చేసుకునే గిరిజన లబ్దిదారులకు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టి స్వయంగా పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలివేరు గ్రామంలో 139 మంది లబ్దిదారులకు పోడు భూముల పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీ, తహసిల్దార్, ఎంపీడీవో, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, ఆవుల పుల్లారావు, భద్రం, ఇందల బుచ్చిబాబు, విజయ్‌నాయుడు, సోడి చలపతి, బాలు, పండు, సుందరి సురేష్, సాల్మన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జోగారావులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి మృతి

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో నివాసం ఉంటున్న సానబోయిన సురేష్ అనే వ్యక్తి నాటుసారా సేవించి మద్యం మత్తులో డ్రైనేజీలో పడి మృతిచెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఈయన మృతిచెందడంతో కుటుంబ పోషకులు అకస్మాత్తుగా మృత్యువాత పడడంతో కుటుంబ రోధనలు మిన్నింటాయి.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## డిసెంబర్‌నుంచి మూడు కొత్త ఓసీల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం

**- అధికారులతో సమీక్షించిన సీఎండీ శ్రీధర్**

కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త:



ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ చేపట్టిన 3 కొత్త ఓపెన్ కాస్ట్ గనుల్లో ఈ ఏడాది డిసెంబర్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని, ఈ గనుల నుంచికనీసం 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని సీఎండీ శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం ఆయన సింగరేణి చేపట్టే కొత్త గనులపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది కొత్తగా ప్రారంభించాల్సిన వీకే ఓసీ, రొంపేడు ఓసీ, గోలేటి ఓసీ గనులకు సంబంధించి ఇంకా మిగిలి ఉన్న అటవీశాఖ అనుమతులను తక్షణమే పొందేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ అనుమతులను సాధించిన వెంటనే డిసెంబర్ నెల నుంచి ఈ గనుల నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. డైరెక్టర్‌లు బలరాం, ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడినడ, అడ్వైజర్ మైనింగ్ డీఎస్ ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, ఈడీ ఆల్విన్ తదితరలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న సీఎం కేసిఆర్

చర్ల ప్రభాతవార్త:

కేసీఆర్ ముఖ్యమంత్రి 13 సంవత్సరాలు తెలంగాణ కోసం ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రని సాధించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారు. దళితుల కొరకు దళితబంధు హుజురాబాద్ నియోజకవర్గంలో 21 వేల మందికి మిగిలిన 118 నియోజకవర్గంలో 100 మందికి చొప్పున వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. బిసి కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక సహాయం ప్రకటించారు. గృహలక్ష్మి పథకం ద్వారా స్వంత ఇల్లు లేని వారికి 3 లక్షలు ఎప్పుడా ఎప్పుడా అని ఎదరు చూస్తున్న గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపినీ చేస్తున్నారని, ఆడిన మాట తప్పుడు మడం తిప్పని ముఖ్యమంత్రి, అసాధ్యం కానిది సాధించడమే కేసీఆర్ అని, 4 లక్షల ఎకరాల భూమిని రూ.లక్ష 51 వేల రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. రైతుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సర్వే నెంబరు సరిహద్దులతో హక్కు పత్రాలు అందజేశారు. దీనితో రైతు బంధు కూడ జమచేశారు. ఏ రాజకీయ పార్టీ చేయలేని పని కేసీఆర్ చేసారు. పోడు భూముల పట్టాలు రైతులు ఆనందం వ్యక్తం చేశారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డి తాతారావు తెలియజేశారు.

## భద్రాద్రి రామయ్యకు భారీగా విరాళాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానం నిమిత్తం బుధవారం పలువురు భక్తులు



భారీగా విరాళాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు సమర్పించారు. వీరిలో అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన రాజాపురం గ్రామస్తులు మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు చిలుకూరి ఉపేందర్‌రెడ్డి, సరోజిని రూ.1,01,116లను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెనుగొండ మండలానికి చెందిన కే.వెంకటరమణలు రూ.1,01,116ల విరాళంను సమర్పించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన చక్కా శ్రీరాములు, ప్రభావతి దంపతులు రూ.1లక్షలను దేవస్థాన కార్యనిర్వహణాధికారికి సమర్పించారు. వీరంతా బుధవారం విరివిగా శ్రీస్వామి వారి దర్శనానికి విచ్చేయగా దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, అక్షతలను అందజేశారు.

## నేడు కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో వేలంపాట

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆర్‌టిసి ఇన్ గేటు వద్ద వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం భక్తులు అమ్మవారికి సమర్పింన చీరలు శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి దేవాలయం ఆవరణలో బహిరంగ వేలములు నిర్వహించబడునని, కావున ఆసక్తి గల భక్తులు ఈ వేలములో పాల్గొని అమ్మవారికి సమర్పింన కాటన్, సిల్క్ చీరలను బహిరంగ వేలములో పాడుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్ కోరారు.

# చదువు మాత్రమే ఎవరినైనా ప్రపంచం ముందు నిలబెడుతుంది

**-ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: చదువు మాత్రమే ఎవరినైనా ప్రపంచం ముందు నిలబెడుతుంది. ఎలాంటి క్లిష్టమైన పరిస్థితులకు భయపడి వెనుకంజ వేయవద్దు అని ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్ అన్నారు. బుధవారం టీటీడీసీ మీటింగ్ హాల్లో జరిగిన ఒక కార్యక్రమంలో పేదరికానికి భయపడకుండా ఉన్నత చదువులకై అమెరికా వెళ్తున్న కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం గ్రామానికి చెందిన అనాథ అయిన నాగళ్ళ శివ అనే విద్యార్థిని శాలువాతో సత్కరించారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులకు దూరమైన అన్నాచెల్లెలు శివ ఉమలను వారి అమ్మమ్మ తాతయ్యలు చదివిస్తుండగా వారిద్దరినీ కరోనా పొట్టన పెట్టుకుంది. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయుడు బండి నాగేశ్వరరావు సామినేని ఫౌండేషన్ వారికి విషయం తెలిపి సాయాన్ని కోరాడు. వెంటనే స్పందించి అమెరికాలో ఉంటున్న రవి సామినేని వారి చదువు బాధ్యతలు తీసుకున్నారు. బీటెక్ పూర్తి చేసిన శివ ఓహ్యో యూనివర్సిటీలో ఎంఎస్ కంప్యూటర్ సైన్స్‌లో అడ్మిషన్ పొందాడు. దానికి అయ్యే ఖర్చును రవి సామినేని భరించనున్నానని శివకు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి శివను ఖమ్మంనికి ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు బోనాల రామకృష్ణ, వాసిరెడ్డి అర్జునరావు, సుధాకర్ పాల్గొని శివను అభినందించి, రవి సామినేనికి ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రి పువ్వాడ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

**-జూలై 7 నుండి సెప్టెంబర్ 23 వరకు దరఖాస్తు**

**-మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు**

**-లైసెన్స్ ఫీజును భరించనున్న పువ్వాడ ఫౌండేషన్**

**-మేయర్, సుడా చైర్మన్, ఆర్‌టీఓ**




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నియోజకవర్గం ప్రజలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌ను అందించనున్నారు. ఈ మేరకు పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీడీఓస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక మీ సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు టూ, త్రీ, ఫోర్ వీలర్ కోసం స్లాట్ బుక్ చేసుకుని ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌ను అందుకోవాలని కోరారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్‌టిఓ కిషన్‌రావు, జిల్లా ఆర్టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్‌జేసీ కృష్ణ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఏఎంవీఐ రాంప్రసాద్, వీరు నాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం నియోజకవర్గం ప్రజలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ యువతను దృష్టిలో ఉంచుకుని వారికి ఉచితంగా లైసెన్స్ అందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. జూలై 7 నుండి సెప్టెంబర్ 23 వరకు ఈ లైసెన్స్ మేళాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ మేళా ద్వారా క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాటిని అయ్యే లైసెన్స్ ఫీజ్ పువ్వాడ ఫౌండేషన్ భరిస్తుందని, డివిజన్‌లోని దరఖాస్తుదారులకు ఆయా డివిజన్ కార్పొరేటర్‌ల ఆధ్వర్యంలో మీకు కేటాయించబడిన తేదీల్లో వచ్చి లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకుని మరుసటి రోజుకి స్లాట్ బుక్ చేసుకుని, స్లాట్ తేదీన జిల్లా ఆర్టిఏ కార్యాలయంలో ఉదయం ఫోటో దిగి, డిజిటల్ సంతకం చేసి సాయంత్రం ఆయా లేర్నర్ లైసెన్సు ధృవ పత్రాన్ని క్యాంపు కార్యాలయంలో తీసుకోవాలని తెలిపారు. చిరునామా కోసం ఆధార్/ ఓటర్ కార్డ్/ బ్యాంక్ పాస్ బుక్/, పాస్ట్ పోర్ట్, పుట్టిన తేదీ ధృవీకరణ కోసం పదవ తరగతి ధృవ పత్రం/ పాన్ కార్డు/ పాస్ పోర్ట్ ద్వారా ఈ యొక్క అవకాశాన్ని లైసెన్స్ లేని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ బోనకల్ రోడ్డు అధ్యక్షులు తెల్లుకుంట్ల ఓంకార్, ప్రధాన కార్యదర్శి రాయపూడి రాజ్‌కుమార్, కోశాధికారి విద్యాలయ విశ్వనాథ్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జన్మదిన సందర్భంగా వాసవి వృద్ధాశ్రమం నందు మూడు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సాయి గణేష్ క్లబ్ కోశాధికారి బిజ్జాల విశ్వనాథం వియ్యంకులు హైదరాబాద్ వారు పేద విద్యార్థికి అత్యధిక మార్కులు సాధించినందుకు గాను గుడిపాటి మాధవ్‌కుమార్‌కి రూ. 5వేలు, ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు వీఎన్ గోల్డెన్ స్టార్ కడగడ శ్రీనివాస్ చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. చలువాది వెంకట లోకేష్ బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థికి రూ.2,500 విశిష్ట అతిథిగా విచ్చేసిన ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఈశ్వర్ సౌజన్యంతో వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. వాసవి వృద్ధాశ్రమంలో ఉంటున్నటువంటి రోశయ్య అనే వృద్ధునికి ఆరోగ్యం బాగాలేని కారణంగా మందుల కొరకు వాసవి క్లబ్ బోనకల్ రోడ్డు వారు రూ.వెయ్యి సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు తెలుకుట్ల ఓంకార్, జిల్లా ఆఫీసర్ తేలుకుట్ల ధనంజరావు, తేలుకుట్ల పురుషోత్తం, దోకుపత్తి నాగేశ్వరరావు, కోదుమూరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ ఇప్పించండి

**-జిల్లా విద్యాశాఖాధికారికి టియుడబ్ల్యూజే(ఐజెయు) వినతి**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీ ఇప్పించాలని కోరుతూ టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా శాఖ బుధవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించింది. సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఖమ్మం నగరం పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చే విధంగా జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థలను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా డీఈఓకు విన్నవించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన డిఈఓ సోమశేఖర్ శర్మ రెండు రోజుల్లో సర్కులర్ జారీ చేయడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన వారిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యోగినాటి మాధవరావు, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, నగర నాయకులు కళ్యాణ్, మేడి రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల అధ్యాపకురాలు నీలం పద్మావతికి డాక్టరేట్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం గాంధీ చౌక్‌లోని మహిళా డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న నీలం పద్మావతికి ఇంగ్లీష్ ప్రావీణ్యంలో డాక్టరేట్ లభించింది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రాధా గోవింద్ విశ్వవిద్యాలయం ఈ డాక్టర్ రేట్‌ను ప్రధానం చేసింది. నీలం పద్మావతి పర్యాయల్ ఆఫ్ హ్యూమన్ కల్చర్ ఇన్ మెమోరీస్ ఆఫ్ ఓరోహన్ పామ్క్స్ సెలెక్టెడ్ రైటింగ్స్ అనే అంశంపై డాక్టర్ అన్ష్ టియోటియ పర్యవేక్షణలో పరిశోధనలు పూర్తి చేశారు. ఇందుకు గాను ఆమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# ఎస్‌బిఐటీ కళాశాలలో పుస్తకావిష్కరణ



ఖమ్మం, జూలై 05, ప్రభాతవార్త : ఖమ్మం నగరంలోని ఎస్ బిటిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ విభాగాధిపతి డా॥ టి చరణ్, జెఎన్‌టీయు ప్రొఫెసర్ డా॥ ఆర్ దుర్గారావులు కలిసి సంయుక్తంగా రచించిన "స్పెషల్ పెలక్ట్రికల్ మెషిన్స్" అను పుస్తకమును కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జెఎన్‌టీయు ప్రొఫెసర్, ఎస్‌బిఐటీ, కళాశాల ఎలక్ట్రికల్ విభాగాధిపతి డా॥ టి చరణ్‌తో కలిసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్పెషల్ ఎలక్ట్రికల్ మెషిన్స్ పుస్తకం వ్రాయటం ఎంతో అభినందనీయమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥య జి ధాత్రి, ప్రిన్సిపల్ డా॥ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్స్ డా॥ ఏవీవీ శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జి సుభాష్‌చందర్, డా॥ జె రవీంద్రబాబు, ఎట్రక్టికల్ విభాగాధిపతి డా॥ టి చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# అడవిబిడ్డల కల సాకారమైన వేళ

అశ్వాపురం,జూలై04,(ప్రభాతవార్త).



పోడు భూములపై గిరిజనులకే యాజమాన్య హక్కు, భావితరాల జీవనోపాధికి భద్రత కల్పించి, వారి కలలకు సాకారం దక్కించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. బుధవారం ఆయన మొండికుంటలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన పోడుసాగుదారులకు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని 17గ్రామపంచాయతీలకు చెందిన 2524మంది గిరిజనులకు 5221ఎకరాల పోడుభూములకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. తొలుత అన్ని గ్రామపంచాయతీల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఆయనకు డప్పు చప్పుళ్ళతో, మంగళ హారతులతో, పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధికారంలో వుంటేనే రైతులకు, గిరిజనులకు, అన్నివర్గాల ప్రజలకు భరోసా వుంటుందని, పోడు పట్టాలతో గిరిజనుల జీవితాలలో వెలుగులు నిండాయని అన్నారు. పోడు పట్టాలతో గిరిజనులకు స్వర్ణయుగం మొదలైందన్నారు. ఆనాడు జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడిన గిరిజనుల ఆరాధ్యదైవం కొమురంభీం ఆదర్శాన్ని పునికి పుచ్చుకొని నేడు గిరిజనులకు పోడు పట్టాలు అందజేసి ఆయన సరసన చేరిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలు నమ్మకుండా ప్రజలకు అన్నివిధాలుగా మేలుచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ ఎం.ఎ రాజు, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, ఆర్ఐలు రాజేశ్వరరావు, నాగమణి, పంచాయతీ కార్యదర్శులు, పోడు సాగుదారులు పాల్గొన్నారు.

## విద్యార్థినీకి అభినందనలు

మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 05 :

మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం గ్రామంలో శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థినీ జి.బిందు టెన్త్ రివెరిఫికేషన్‌లో 10/10 జీపీఏ సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ సాంబశివరెడ్డి, డైరెక్టర్లు పొట్ల సురేష్, బి.శశికిరణ్‌లు విద్యార్థినీకి ప్రత్యేకంగా బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కన్వేన్స్ వాహన డ్రైవర్లకు పెరిగిన వేతనాలు అమలు చేయాలి

మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 05 :



సింగరేణి ప్రైవేట్ కన్వేన్స్ వాహన డ్రైవర్లకు సీఎం పీఎఫ్ అమలుకు సంబంధించి కోర్టు ఆదేశాలు అమలు చేయడంతోపాటు వేతన బకాయిలు చెల్లించాలని పెరిగిన వేతనాలు వెంటనే అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, అంగోతు మంగిలాల్, రవి, సంతోష్, నితిన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 9న భద్రాచలంలో ఉపాధ్యాయుల సదస్సు

**టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు**

మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 05 :



ఈ నెల 9న ఐటీడీఏ భద్రాచలంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ఉమ్మడి జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు ఏజీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఐటీడీఏ ఉపాధ్యాయుల, స్కూల్స్, సీఆర్‌టీల సమస్యలు తక్షణమే పరిష్కరించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 9న భద్రాచలంలో జరిగే ఉమ్మడి జిల్లా సదస్సుల్లో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బి.రాము, కారం సీతారామయ్య, మీరా హుస్సేన్, వీరస్వామి, భాస్కర్‌రావు, కాంతారావు, ఇంద్రసేనారెడ్డి, విజలక్ష్మి, రాంబాబు, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన కొర్లకుంట దీక్షిత

అశ్వాపురం,జూలై04,(ప్రభాతవార్త).

నీట్ పరీక్షల్లో 772ర్యాంకుతో ఎంబీబీఎస్ సీటు సాధించిన అశ్వాపురంకు చెందిన ఉదయలక్ష్మి మెడికల్ యజమాని కొర్లకుంట రాంబాబు-సరిత దంపతుల కుమార్తె దీక్షితను బుధవారం అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్, అధ్యాపకబృందం శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దీక్షిత తల్లిదండ్రులు కళాశాల విద్యార్థులకు ఎంసెట్ మెటీరియల్‌ను అందజేశారు. వ్యాపారవేత్త నంబూరి వెంకన్న, అధ్యాపకులు సుధాకర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

**పోలెబోయిన శ్రీవాణి**

కరకగూడెం,(ప్రభాతవార్త):



కాంగ్రెస్‌పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ మహిళా నాయకురాలు, సమత్ భట్టుపల్లి సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి అన్నారు. బుధవారం కరకగూడెం మండలంలో నిర్వహించిన ప్రజా చైతన్యయాత్రలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం లక్షల కోట్లు దోచుకుంటుంటే, రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దండుకుంటుందన్నారు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి పథకాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. చనిపోయే బామ్మకు పెన్షన్ ఇస్తారు కాని ఆ బామ్మను సాదుకునే మనువడికి ఉద్యోగం ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని వచ్చాక నిరుద్యో యువత రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేస్తుందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పార్టీని ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## కొండాపురం ఏజెంట్‌కు ఘన సన్మానం

మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 05 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని ఏజెంట్ జి.నాగేశ్వరరావు బదిలీపై కొత్తగూడెం కార్పోరేట్‌కు ఎస్టేటు డైరెక్టర్(పీపీ)గా వెళ్తున్న సందర్భంగా స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో అధికారులు బుధవారం ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, శ్రీనివాసచారి, లక్ష్మీపతిగౌడ్, వెంకటరమణ, వెంగల్‌రావు, సలగల రమేష్, కె.వెంకట్రావు, అనురాధ, డాక్టర్ మేరీ కుమారి, శ్రీనివాసమూర్తి, అబ్దుల్ షబ్బీరుద్దీన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## నూతన విద్యార్థులకు పాత సమస్యలే స్వాగతం

**-పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ**

మణుగూరు, (ప్రభాతవార్త), జూలై 05 :



నూతన విద్యా సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో పాత సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ముద్రించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల, కళాశాలల్లో సమస్యలు అనేకం ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు గాలికి వదిలేసిందన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉండటంతో విద్యార్థులకు కనీసం మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ జిల్లా అధికారులు అన్ని రకాల ప్రభుత్వ విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంజి, చందు, దేవందర్, సాయినాథ్, దేవేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ స్వల్పకాలిక విస్తారక్ శివకు ఘనసన్మానం

అశ్వాపురం,జూలై04,(ప్రభాతవార్త).

భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్(నా బూత్ శక్తివంతమైనది)కార్యక్రమానికి గతనెల 29న మండలానికి విచ్చేసి నేటివరకు కేంద్రప్రభుత్వ సంక్షేమపథకాలను మండల ప్రజలకు తెలియజేస్తూ, బూత్ స్థాయిలో జరిగే పనివిధానాలను బూత్ అధ్యక్షులకు వివరించిన ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంకు చెందిన అడబాల శివను బుధవారం మండల బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి పార్టీ నాయకులు కృషిచేయాలని, పర్యటనలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పినపాక కన్వీనర్ పున్నం బిక్షపతి, నియోజకవర్గ విస్తారక్ కొండి ప్రభాకర్, జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి, మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మా సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# నోట్ల రద్దు పేరుతో ఉద్యోగాలు తొలగించిన ఘనత మోదీదే..

- ప్రశ్నించిన వారిని జైల్లో నిర్బంధించారు- దేశంలో పెరిగి పోతున్న మతోన్మాదం- టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ నేత నర్సింహారెడ్డి





**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
పెద్దనోట్ల రద్దు పేరుతో రెండు కోట్ల యువకుల ఉద్యోగాలని తొలగించిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిదని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు ఎ.నర్సింహారెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్యలు అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర 8వ మహాసభ ఇల్లెందు పట్టణంలోని పగడాల వెంకన్న (ఐతా వంక్షన్ హాల్)లో బుధవారం పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కోటీ ఏభై లక్షల ఉద్యోగాలను ఇచ్చిన ఘనత మాదేనని ప్రకటిస్తున్న మోదీ ప్రభుత్వం పెద్దనోట్ల రద్దు కాలంలో రెండు కోట్ల 50 లక్షల మంది ఉద్యోగాలను తొలగించిన సంగతి తెరమీదకి తీసుకురావడం లేదని అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా టెండర్ల పేరుతో, కాంట్రాక్టీకరణ పేరుతో అరకొర అవకాశాలు కల్పిస్తూ చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించే పరిస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేవని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆదాని, అంబానీ జేబు సంస్థగా మారిపోయి ప్రవేటీకరణను ప్రోత్సహిస్తు వారికే ఉద్యోగాలను సైతం టెండర్లుగా ఇస్తూ చదువుకున్న వారిని ఒక బఫూన్లుగా చూపిస్తూ పెట్టుబడుదారుల్ని హీరోలుగా చిత్రీకరిస్తూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. దేశంలో సీఎంఐ నివేదిక ప్రకారం 22 కోట్ల మంది పని లేకుండా ఉన్నారని, ఒకే దేశం, ఒకే భాష, ఒకే నాయకుడు, ఒకే మతం పేరుతో హిందూ మత వాదాన్ని పెంచి పోషిస్తూ యుతను మత్తులో మతంలో ముంచుతూ పరిపాలన కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంపద మొత్తం కూడా ఒకటిగా కావాలని అది బడుగు బలహీన వర్గాలకు చెందాలని డిమాండ్ చేశ్యారు. డిగ్రీలు, పీజీలు, పీహెచ్‌డీలు చేసిన యువత అమ్మానాన్నల ఆశలు తీర్చాలని లక్షల రూపాయలతో కోచింగుల్లోకి వెళ్లి ఇప్పటి వరకు ఉద్యోగాలు రాకపోవడంతో తల్లిదండ్రులకు ముఖం చూపించలేక ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. దేశాభివృద్ధి పేరుతో జీఎస్టీల రూపంలోపన్నులను వసూలు చేస్తూ సంవత్సరానికి రూ.25 లక్షల ఆదాయం వస్తుంటే దానిని పేద ప్రజలకు ఖర్చు పెట్టే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పేరుతో దొందూ దొందుగానే వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా దేశంలో యువత ఐక్యం కావాల్సి నటువంటి పరిస్థితి ఏర్పడిందని, ప్రశ్నించే తత్వాన్ని యువత నేర్చుకోవాలని, భగత్‌సింగ్, అల్లూరి, కిరణ్, కుమార్, పగడాల వెంకన్న, తుడుం రామయ్య ఆదర్శాలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం, మోదీ ప్రభుత్వం కలిసి ప్రశ్నించే గొంతుకులను అణిచివేస్తున్నాయని యువకులు, ప్రభుత్వాల విధానాలను పసిగట్టి ఐక్యంగా ఉద్యమాలు నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, మాజీ విద్యార్థి, ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు సాదినేని పూర్ణచందర్‌రావు, కొత్త వెంకటేశ్వర్లు, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు భూక్య బాలు, పీవైఎల్ రాష్ట్ర నాయకులు కోల లక్ష్మీనారాయణ, కునుకుంట్ల సైదులు, గణేష్, పర్సిక రవి, చింత నర్సింహారావు, గొర్రెపాటి రమేష్, బెజాడి కుమార్, రవి, తిరుపతి పాల్గొన్నారు.




## ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటులోకి వచ్చిన డయాలసిస్ సేవలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఇటీవలే ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా ప్రారంభించిన డయాలసిస్ సెంటర్ సేవలు బుధవారం నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రిలో మొట్టమొదటిగా డయాలసిస్ సేవలు అందుకుంటున్న స్థానికుడు కటకం దయాకర్‌రావును ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నాటి కల నేడు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కృషితో డయాలసిస్ సెంటర్ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిందన్నారు. పట్టణంలో ఉన్న డయాలసిస్‌తో బాధ పడుతున్న పేషెంట్లు అందరూ ఉపయోగించుకోవా లన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుతో పేషెంట్లు సంతోషిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర ఈశ్వర్, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఫ్‌డీవోను సత్కరించిన మున్సిపల్ ఛైర్మన్




**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు ఫారెస్ట్ డివిజన్ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకన్నను ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు బుధవారం మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర ఈశ్వర్, మహేష్, సూర్యనారాయణ, మెరుగు కార్తీక్‌లు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు నేటికీ అందలేదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందావత్ రమేష్‌బాబు, నాయకుడు దాసరి గోపాలకృష్ణలు అన్నారు. ఆ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎంఈవో, డీఈవోలకు వినతి పత్రం అందజేశారు. వీటితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నెల రోజులు గడిచాక ఇప్పుడిప్పుడే కొద్దిపాటి పాఠ్యపుస్తకాలు ఇస్తున్నారని, విద్యార్థులకు చదువులు ఎలా అబ్బేది అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించాలని, లేని పక్షంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పట్టణ నాయకుడు వాసం వినీత్ పాల్గొన్నారు.

## పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండలంలోని పలు గ్రామాలలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా పేద రైతులకు బుధవారం ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. బేతంపూడి, గోల్యాతండా పంచాయతీలతో పాటు తదితర పంచాయతీలోని గ్రామాలకు చెందిన రైతులకు హక్కుదారు పట్టా పుసనతకాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చాలా రోజులుగా భూములు సాగు చేసుకుంటున్నప్పటికి వాటికి హక్కుదారులు కాదని ఇన్నాళ్లు పలు ఇబ్బందులు ఎదురుకున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంతో ఆ బాధలు తొలగి పోతాయన్నారు. పోడు రైతులు ఇక నుండి హక్కుదారులు అవుతారని పేర్కొన్నారు. పట్టాలతో పాటుగా సాగు సహాయం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కొత్తగా అందివచ్చిన పట్టాలతో వంశపార్యంగా హక్కుదారులు అవుతారని, బ్యాంకుల రుణాలు పొందేందుకు అర్హులు కానున్నారన్నారు. కార్యక్రమంలో గ్రంధాల ఛైర్మన్ రాజేందర్,ఎంపీపీ భూక్య రాధ, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు యంపీడీవో వీరబాబు, ఎంపీవో గాంధీ, కార్యకర్తలు, పోడు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉపాధ్యాయ అభినందన సభను విజయవంతం చేయండి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



ఈ నెల 8న హైద్రాబాద్‌లోని బంజారా భవన్‌లో జరిగే గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ అభినందన సభను విజయవంతం చేయాలని గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12న ఎలల వేతనం ఇచ్చిన సందర్భంగా జిల్లాలో ఉన్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు కలసి రావాలన్నారు. ఈ అభినందన సభకు రాష్ట్ర మంత్రులు, గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ముఖ్య అతిథులుగా హాజరు అవుతాని తెలిపారు. సమావేశంలో వీరన్న, మంగీలాల్, స్వామీ, జనార్ధన్, సీతారం, రవి తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో మొదటగా గెలిచే స్థానం ఇల్లందు



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలోని ఇల్లందు నియోజక వర్గంలో మొట్ట మొదటగా గెలిచే స్థానం ఇల్లందు అని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, భూక్య రాంచందర్‌నాయక్‌లు పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపి, మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సువర్ణ అక్షరాలతో లిఖించబడగాయని, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మెలసి పనిచేస్తామని, అదిష్టానం చెప్పినట్లుగా సర్వే ఆధారంగానే టికెట్లు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ధర్మా,ఇల్లందు టౌన్ మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ,మూడ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాసదస్సును విజయవంతం చేయండి

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
ఈనెల 9న ఐటీడీఏ భద్రాచలంలో జరిగే గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ఉమ్మడి జిల్లా విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. కిషోర్‌సింగ్ పిలుపు నిచ్చారు.బుధవారం ఎహెచ్ఎస్ గంగారం, కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో మండల శాఖ అధ్యక్షురాలు మంగతాయి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఐటిడిఏ ఉపాధ్యాయుల సీఆర్టీల సమస్యలు తక్షణమే పరిష్కరించి, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో పోస్టులు మంజూరు చేసి నూతన నియమకాలు చేయాలని, మధ్యంతర భృతి ప్రకటించి జూలై1 నుండి పీఆర్సీని నియమించాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జూలై 9న ఐటిడిఏ భద్రాచలంలో జరిగే ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాక్షురాలు వరలక్ష్మి, మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మంగతాయి, నరసింహారావు, కార్యదర్శిలు వెంకటేశ్వర్లు, నాగునాయక్, సోషల్ మీడియ కన్వీనర్ ఐటిడిఏ సబ్ కమిటీ సభ్యులు బాలు, గంగారం, కోయగూడెం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# 'గోపాల' స్వామి ..... నీ భూములు ఏవి?

*-గొర్రె గోపాలం పేరుతో అన్యాక్రాంతం...? - అగ్రవర్ణానికి చెందిన వారే ఈ దోపిడికి మూలం...?*

*- 10సంవత్సరాల క్రిందట ఒకే నెలలో అంతరించిన గొర్రె గోపాలం కుటుంబం. - 11.8ఎకరాల పట్టాభూమి హాంఫట్*

**- వేలంపాటతో**

**ఆక్రమణదారులలో మొదలైన గుబులు**

*దమ్మపేటరూరల్,జులై 5 ప్రభాతవార్త :*

సాక్షాత్తు దేవుడు సొమ్మునే కాజేస్తున్న ఈ రోజుల్లో ఆనాడే అంటే దాదాపుగా 1956 నాటి కాలంలోనే కొందరు వ్యక్తులు దర్జాగ శ్రీ స్వామి వారి దేవుడు భూములను కాజేశారంటే వారి అద్భుత తెలివిని మెచ్చుకోక తప్పుతుందా మరి.ఏజెన్సీ చట్టం ప్రకారం 1/70 లో గిరిజనేతరులు ఎవరూ కూడా పట్టాదారులుగా రికార్డులలోకి రాకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ ఆనాడే కొందరు గిరిజనేతర వ్యక్తులు దేవుడు పేరుతో ఉన్న భూములను కాజేశారని గ్రామంలో అనాధిగా వార్తలు వినిపిస్తున్నాయి.రికార్డులలో వేణుగోపాల స్వామి పేరుతో ఖాస్రా పహణీలలో ఉన్నప్పటికీ భౌతికంగా అవి ఎవరి కబంధ హస్తాలలో చిక్కుకున్నాయో అధికారులు, గ్రామపెద్దలు తేల్చలేని దుస్థితి. గత 5 సంవత్సరాల వరకు కొందరు స్థానికులు అట్టిభూముల కోసం కోర్టులను ఆశ్రయించి తిరిగి తిరిగి వేజారి పోయారు. ప్రతి ఒక్కరూ ఆ ఆలయానికి భూములు ఉన్నమాట వాస్తవమే కానీ ,అవి ఎక్కడ ఉన్నాయో తెలియదంటూ తప్పించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆలయానికి నూతన కమిటీ ఏర్పాటు చేశారు. దానికి ఛైర్మన్‌గా ఉన్న పసుమర్తి వీరేశ్వరరావు నాటి నుండి అనేక కోర్టులను ఆశ్రయించడం, గతంలో ఇట్టి భూములను తిరిగి ఆలయానికి అప్పగించడం కోసం శ్రమించిన వారి సలహాలు,సూచనల మేరకు కోర్టులనుండి ఆర్డర్ కాపీలను తీసుకురావడం జరిగింది. వాటిని నిర్ధారణ చేయాలని అనేక పర్యాయాలు స్థానిక అధికారులు చుట్టూ తిరిగినా ఏ మాత్రం పట్టించుకోలేదని ఛైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే మంగళవారం ఎండోమెంట్ ఇవో భీమవరపు సూర్యప్రకాశరావు నేతృత్వంలో దేవస్థాన భూములకు వేలంపాట నిర్వహించారు. అట్టి పాటను ఓ సామాజిక వర్గానికి (రిజర్వేషన్ ) చెందిన రైతుకు దక్కేలా స్థానిక రైతులు అతనిని ప్రోత్సహించారు. ఇదంతా పరిశీలన చేస్తే ఎప్పటినుండో అన్యాక్రాంతం లో ఉన్న దేవాలయ భూములు ఎలాగనైనా ఆలయానికి స్వాధీన పరచాలనే సంకల్పం చాలా ధృడంగా



ఉన్నట్లు తెలుస్తుంది. ఎప్పటినుండో కోర్టుల ద్వారా పరిష్కారం కాని సమస్యలను ఈ పధకం ద్వారా సునాయాసనంగా ఆలయకమిటీ వారు, ఎండోమెంట్ అధికారులు చేజిక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని స్థానికులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. అది కూడా మరెంతో దూరంలో ఉండబోదని, ఎండోమెంట్ అధికారులు వేలంపాట రోజునే బహిర్గతం చేయడంతో స్థానిక ప్రజలలో ఆసక్తి నెలకొంది.

**దేవాలయ భూముల గోల్‌మాల్ రహస్యం ఏమిటి ....?**

ఆలయానికి దాదాపుగా 100,200 సంవత్సరాల క్రిందటనే శ్రీ వేణుగోపాల స్వామి వారి పేరుతో అసలు ఆసామి కాలంలో రికార్డులలో ఉన్నట్లు స్థానికుల సమాచారం. దానిని కాలక్రమేణ కొందరు మేధావులు తమ వద్ద జీతం పనిచేసుకునే ఓ వ్యక్తి పేరు వేణుగోపాల స్వామి పేరుతో దగ్గర సంబంధాలు ఉండటంతో అప్పటి అధికారుల ద్వారా రికార్డులలో పేర్లు మార్చి , సదరు వ్యక్తి దగ్గర నుండి మరలా కొనుగోలు చేసినట్లు రికార్డులలో రీ ఎంట్రీ అయ్యారని స్థానికుల ద్వారా వస్తున్న సమాచారం. అట్టి సర్వే నంబర్లను బై నంబర్లుగా మార్చారని కొందరు గ్రామపెద్దలు ఆరోపిస్తున్నారు. ఆనాడు వేణుగోపాల స్వామి పేరుతో ఉన్న భూములను తన పేరుతో మార్చుకున్న వ్యక్తి ఇదే మండలం, జమేదారు బంజర గ్రామ పంచాయితీ వ్యక్తిగా కొందరు చర్చించుకుంటున్నారు. దాదాపుగా 11 ఎకరాల 8 కుంటల భూమి మొత్తం అన్యాక్రాంతానికి గురై , ఏళ్ళు గడుస్తున్నాగానీ ఏ ఒక్కరూ ప్రశ్నించడం లేదంటే అట్టి భూములను ఆక్రమించుకున్న వ్యక్తులు సమాజంలో బాగా ధనవంతులై ఉండాలి....? లేదా.. రాజకీయ నాయకులై ఉండాలి...? లేదా ప్రజా బలం ఉండి ఉండొచ్చునని స్థానికులు మధన పడుతున్నారు. ఎందుకంటే సామాన్య ప్రజల చేతిలో ఉన్నట్లైతే అట్టి భూములను వారి నుండి ఏనాడో అధికారుల ద్వారా స్వాధీనం చేసుకునే అవకాశం లేకపోలేదు.

**10సంవత్సరాల క్రిందట ఒకే నెలలో అంతరించిన గొర్రె గోపాలం కుటుంబం. :.**

ఎవరైతే వేణుగోపాల స్వామి భూములను అన్యాక్రాంతం చేసిన వ్యక్తిగా ప్రజలలో అనుమానితుడిగా భావించబడుతూ ,చరిత్రలుగా స్థానికుల నుండి చర్చలలో ప్రధాన పాత్రదారుడిగా ఉన్నాడో ... అట్టి వ్యక్తి దాదాపుగా తన 60వ ఏట ఆకస్మిక మృతి చెందాడని కొందరు స్థానికుల సమాచారం. అంతేగాక అతను మృతి చెందిన అదే నెలలో అతని భార్య 10రోజుల వ్యత్యాసంతో అంతుచిక్కని అనారోగ్య సమస్యతో మరణించడం, తర్వాత 10రోజుల వ్యవధిలో 25 సంవత్సరాల వయసున్న తన కుమార్తె కూడా మృతి చెందడం జరిగిందని కొందరు చరిత్రలుగా చర్చించుకుంటున్నట్లు సమాచారం. అంటే స్వామి భూములను అన్యాక్రాంతం చేయడానికి పరోక్షంగా సహకరించినందుకే ఇలా జరిగి ఉంటుందా...? లేక మరేమైనా ఇతరత్రా కారణాలు ఉండి ఉంటాయా...? అనేది అంతుచిక్కని ప్రశ్నగా స్థానికులలో చర్చనీయాంశంగా మారింది.

**సోమవారం నాటికి క్లియరెన్స్ :..**

వేలంపాట ద్వారా దేవస్థాన భూములను దక్కించుకున్న రైతుకు ఎండోమెంట్ ఇవో స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ సోమవారం నాటికి ఎండోమెంట్ సర్వేయర్ ద్వారా రికార్డులలో ఉన్న సర్వేనంబర్ల ఆధారంగా భూములు ఎక్కడ ఉన్నాయో తేల్చే ప్రయత్నం చేసి భూములను అప్పగిస్తామని చెప్పినట్లు సమాచారం.ఐతే వేలంపాటకు ప్రకటన చేసిన నాటినుండి అన్యాక్రాంతం చేసిన భూస్వాములు మాత్రం మీనమేషాలు లెక్కిస్తూ, ఎవరిని ఆశ్రయించాలి....? కోర్టుల ద్వారా స్టే ఆర్డర్లు ఎలా తీసుకురావాలి....? అనే పనిలో పడి గుబులు చెందుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. చూద్దాం మరి ఏమి జరుగుతుందో.......

## కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నిక

*మరిపెడ, జులై5, ప్రభాతవార్త*

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన పెండ్లి రఘువీరారెడ్డిని కాంగ్రెస్‌పార్టీ మరిపెడ మండల అధ్యక్షునిగా, మరిపెడ గ్రామానికి చెందిన



ఎస్‌కె తాజుద్దీన్‌ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా మీద ఎంతో నమ్మకంతో పదవులు ఇచ్చుటకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి మా వంతు కృషిచేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటేందుకు ప్రతి నాయకుడు ఒక సైనికుడిలా పనిచేసేందుకు కృషిచేస్తామన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా అంజయ్య

*మహబూబాబాద్, జులై5, ప్రభాతవార్త*



మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఘనపురపు అంజయ్యను, రూరల్ అధ్యక్షునిగా మిట్టకంటి రాంరెడ్డి, కేసముద్రం మండల అధ్యక్షునిగా అల్లం నాగేశ్వర్‌రావు, గూడూరు మండల అధ్యక్షునిగా నూనావత్ రమేష్, ఇనుగుర్తి మండల అధ్యక్షునిగా కురెల్లి సతీష్, నెల్లికుదురు మండల అధ్యక్షునిగా గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు జాతీయ, రాష్ట్ర నేతలకు, జిల్లా డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, వెన్నంశ్రీకాంత్‌రెడ్డి, బెల్లయ్యనాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నా వంతు కృషిచేస్తానని అన్నారు. పార్టీ అధిష్టానం మేరకు పనిచేస్తానని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి శాయశక్తులా కృషిచేస్తానన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారితో కలసి పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పెరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## రాంచంద్రారెడ్డి విగ్రహ స్థల పరిశీలన



*మహబూబాబాద్, జులై5, ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీపంలో నూకల రాంచంద్రారెడ్డి విగ్రహ ఏర్పాటు సందర్భంగా బుధవారం కమిషనర్ ప్రసన్నరాణితో కలసి స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన పనుల వివరాలను తెలుసుకొని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశాలను ఆదేశాలు ఇచ్చారు. ఆయన వెంట డిఈ ఉపేందర్, ఎఈ సురేష్, వర్క్ ఇన్స్‌పెక్టర్‌లు, కాంట్రాక్టర్‌లు ఉన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

*మరిపెడ, జులై5, ప్రభాతవార్త*

ఆల్ పెన్షనర్‌ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గాదె అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ ఉప కోశాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎస్‌టివోకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం పెన్షనర్‌ల అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఎస్‌టిఓ కార్యాలయం ఎదుట జూలై 4,5వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. న్యూ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాలలో సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని గుర్తుచేశారు.



గత హామి మేరకు తెలంగాణ ఫ్రెండ్లీ గవర్నమెంట్ కూడా సిపిఎస్‌ను రద్దుచేసే విధంగా తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మాణం చేయాలని కోరారు. పెన్షనర్‌లు పొందే జీవనభృతి పెన్షనర్‌లకు ఆదాయపు పన్ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, నర్సింహారెడ్డి, మదర్, వాల్యానాయక్, గొడిశాల వీరయ్య, సిహెచ్ కొమురయ్య, వెంకన్న, మహిళ అధ్యక్షురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం

*మహబూబాబాద్, జులై5, ప్రభాతవార్త*

రాష్ట్రంలో పేద ప్రజలను అభివృద్ధి చేయడమే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన 56మంది లబ్ధిదారులకు రూ.13.56లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా పథకం వర్తించని వ్యాదులకు పేదలను ఆదుకోవడం కోసం సిఎం కేసీఆర్ ప్రత్యేక నిధులను మంజూరు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టె పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజాకర్షక పథకాలను రూపొందించిన సిఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచాడన్నారు.

## కాంట్రాక్టు ఉపాధ్యాయ అభినందన సభను విజయవంతం చేయండి

*టేకులపల్లి, (ప్రభాతవార్త):*

ఈ నెల 8న హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో జరిగే గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ అభినందన సభను విజయవంతం చేయాలని గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ పిలుపు నిచ్చారు.

# గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి



వైరా,జులై05,ప్రభాతవార్త: వైరా మండలం సిరిపురం గ్రామంలో పంచాయతీ కార్మికులు జులై6 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా నాయకులు షేక్ లాల్‌మియా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12769 గ్రామపంచాయతీల్లో దాదాపు 50వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని, వీరిలో పారిశుద్ధ్యం కార్మికులు, స్లీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్ డ్రైవర్లు, కారో బార్లు, బిల్లు కలెక్టర్‌లు వివిధ కేటగిరీలో విధులు నిర్వహిస్తున్నారని, వీరందరూ పేద బలహీన వర్గాలకు చెందిన వారు అని, భారత రాజ్యాంగం పారిశుద్ధ్యం పనులు చేస్తున్న వారికి ప్రభుత్వాలు ఉపాధి కల్పించాలని, స్థిరమైన వేతనాలు ఇవ్వాలని చెబుతున్నప్పటికీ ఆ బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వివిధ రకాల కేటగిరీలను రద్దు చేసి కలం పట్టిన కార్వోర్ బిల్ కలెక్టర్ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని, సిబ్బంది నైపుణ్యం లేని పనులు చేయించడంతో అనేక ప్రమాదాలు జరిగే ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసిందని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఇట్స్ టర్మ్ డైలీవేజ్ తదితర రకాల పేర్లతో ఉపాధి పొందుతున్న కార్మికుల శ్రమను దోచుకుంటుందని అన్నారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయడం లేదని అన్నారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్నందుతున్నాయని, ఇక రాష్ట్ర ప్రభుత్వం తీరరు మరింత దారుణంగా ఉందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో జులై6 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని, కార్మికులు అధిక సంఖ్యలోపాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు టి.వెంకటేశ్వర్లు, టి.తిరుపతిరావు, టి.మహేష్, షేక్ నాగుల్‌మీరా, షేక్ కాజావలి పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై దృష్టిని సారించిన పంచాయతీ



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 5 వర్షాకాలంలో సీజనల వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక దృష్టి సారించిందని ఎర్రబోడు సర్పంచ కురసం సత్యనారాయణ అనా న్నరు. ఎర్రబోడులో బుదవారం పోశం వెంకటేశ్వర్లు ఇంటి వద్ద నుండి అంగన్వాడీ పాఠశాల వరకు వరద నీరు ప్రవహించే కాలువల్లో మట్టి నిండిపోయి ఉంది. సర్పంచ్ స్వయంగా సిబ్బందితో మట్టిని తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సర ్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో ప్రజలు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదనీరు రహదారులపై నిల్వకుండా సైడ కాల ్వల ద్వారా దిగువ ప్రాంతాలకు పంపిస్తున్నట్లు చెప్పారు. ప్రతిఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలలో నీరు పోయే విధంగా ఏర్పాటుచేసుకోవాలన్నారు. రహదారి మార్గాలపై ఇంట్లో వినియోగించిన నీరు రహదారుల పైకి వస్తే జరిమానా విధించటం జరుగుతుందన్నారు ప్రధానంగా పశువులను రహదారి మార్గంపై కట్టి వేయరాదని వ్యవసాయ పరికరాలు రహదారులపై ఉంచినచో రూ 5వేలకు పైగా జరిమానా విధిస్తామన్నారు. పంచాయతీ పాలక వర్గానికి పారిశుధ్యం విషయంలో గ్రామస్తులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది రాము, రమేష్, భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కురిసిన భారీ వర్షం

### -రైతుల్లో సంతోషం

### -మెట్టపైర్లకు ప్రాణం పోసిన వాన



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 5 వ్యవసాయ సీజన్ ఆరంభమై రోజులు దాటుతున్నా ఇటీవల కాలంలో వర్షాలు కురవక ఆందోళన చెందిన రైతులకు మంగవారం రాత్రి కురిసిన భారీ వరా ్షనికి రైతుల్ల సంతోషం వెల్లివిరిసింది. గ్రామీణప్రాంతాలలో వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతుండటంతో అనేక మంది రైతులు పత్తి విత్తనాలు వేయడంతోపాటు మిర్చి నారు పోసారు. వర్షాలకు ఎదురుచూస్తున్న సమయంలో గంటకు పైగా భారీ వర్షం కురవడంతో మెట్ట పైర్లకు ప్రాణం పోసినట్లు అయింది. మాదారం, పేరుపల్లి,కారేపల్లితో పాటు పలు పంచాయతీల్లో చెరువులకు, కుంటలకు వరదనీరు చేరుకుంది.

## మతోన్మాదాన్ని ప్రోత్సాహిస్తున్న బిజెపి ప్రభుత్వం




కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 5 కేంద్రంలోని బిజెపి ప్రబుత్వం మతోన్మాదాన్ని ప్రోత్స హిస్తూ వివిధ జాతుల మధ్య విబేదాలు సృష్టిస్తుందని సిపిఎం నేత, రాజకీయ విశ్లేషకులు పిట్టల రవి అన్నారు. సింగరేణి మండలం మాణిక్యారం గుడి తండాలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు తినే ఆహారంపై ఆంక్షలు విధిస్తూ మతాచారాల ప్రకారం ధరించే దుస్తులపై కూడా బిజెపి మూకదాడులకు ఎగబడుతున్నారని విమర్శిస్తున్నారు బిజెపి అనుబంధ సంస్తలకు కావాల్సి ంది హిందూ మత రక్షణ కాదని మతోన్మాదం రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవటమే ఎజెండా అని అన్నారు. తన వైఫల్యాలలను కప్పిపుచ్చుకునేందుకే మైనార్టీలను సరిహదు ్ద వివాదాలను బూచిగా ప్రచారం చేస్తున్నారన్నారు. బిజెపి పాలనలో దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని నిరుపేద వర్గాలపై ఆర్దికంగా పెనుభారంగా మారిందన్నారు కమ్యూనిజం స్వార్దం లేనిదని విశాల దృక్పథంతో అన్ని వర్గాల సంరక్షణను కోరుకుంటుందన్నారు రాజ్యాంగ ం జాతీయ జెండా పట్ల గౌరవం లేని బిజెపి దేశభక్తి గురించి మాట్లాడుతుందని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, వజ్జా రామారావు, కరపతి సీతారాములు, పొడుగు పెంటయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, పాపిన్ని నాగేశ్వరరావు, మన్నెం బ్రహ్మయ్య, కరపతి సీతమ్మ, రామచంద్రయ్య తదితరులు పాలొ ్గన్నారు.

## ముచ్చర్లలో పైపులైన్ లీకేజీ పనులు

కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త: కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో పైపులైన్ లీకేజీ పనులను బుధవారం నిర్వహించారు. ప్రధాన రహదారి ప్రక్కనే పైపులైన్ లీక్ కావడంతో అట్టి పను లను నిర్వహించారు. గ్రామస్తులు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి నీటి సరాఫరాను కొనసాగించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మెన్ తీర్ధాల చిదంబరరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.






## ఘనంగా రాంబాబు యాదవ్ పుట్టినరోజు వేడుకలు



వైరా,జులై05,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ యూనియన్'బిఆర్‌టియు అధ్యక్షులు రాంబాబు యాదవ్ పుట్టినరోజు పురస్కరించుకొని వైరా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయం నందు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దొంతెబోయిన శేషగిరిరావు యాదవ్, ఎక్కిరాల ప్రభాకర్‌రావు, జి.నరేష్, జి.రామారావు, వి.వెంకయ్య, షేక్ సమ్మద్‌మియా, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## యూత్ జోడో బూత్ జోడో సమీక్షా సమావేశం



వైరా,జులై05,ప్రభాతవార్త: వైరాలో నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్ ఆధ్వర్యంలో బూత్ జోడో యూత్ జోడో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాలోతు రాందాస్‌నాయక్‌లు హాజరయ్యారు. జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ బలోపేతం చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు. అదేవిదంగా ఇండియన్ యూత్ కాంగ్రేస్ చేపట్టిన బూత్ స్థాయిలో కాంగ్రేస్ పార్టీని బలోపేతం చేయడానికి యూత్ జోడో బూత్ జోడో కార్యక్రరమాన్ని తీసుకురావడం కాంగ్రేస్ పార్టీకి ఇది చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ ఏన్కూరు మండల కోఆర్డినేటర్ యండ్రాతి సాయిరోహిత్, నియోజకవర్గ యూత్ నాయకులు పతంగి నగేష్, వైరా పట్టణ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు తోటకూర గోపి, కొణిజర్ల యూత్ కాంగ్రేస్ నాయకులు శంకర్‌నాయక్, తాటి వెంకటి, నవీన్, తోటకూర వీరబాబు, కోసూరి సాయి, నాగరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రేస్ శ్రేణులు, వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, వైరా పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులుఏదునూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 5 సింగరేణి మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర వీరునాయక్ ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు ఈ పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఈ సందర్భంగా హెచ ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద విద్యార్థులకు మరుగుదొడ్లు, విద్యుత , విశాలమైన తరగతి గదులు సమకూర్చటంతో పాటు కృత్యాదార బోధన పద్దతిద్వారా సులభమైన రీతిలో విద్యను అందిస్తున్నారు. ప్రాథమిక స్థాయినుండి విద్యార్థులకు ఆంగ్ల భాషా బోధనతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రత్యేక తరగతుల ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సండ్రను విమర్శించే స్థాయి మువ్వాకు లేదు

## -ఎమ్మెల్యేని విమర్శిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు -విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మహేష్



**సత్తుపల్లి, జూలై 5, ప్రభాతవార్త:**
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చేసుకుంటూ మూడు దఫాలుగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను విమర్శించే స్థాయి మువ్వా విజయ్‌బాబుకు లేదని బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసులు విలేకరులతో మాట్లాడుతూ మువ్వా విజయ్ బాబు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో 15 సంవత్సరాల పాటు కొనసాగుతూ ఉన్నారని, ఇటీవల కాంగ్రెస్‌లో చేరినంత మాత్రాన ఎమ్మెల్యే సండ్రను విమర్శించడం పద్ధతి కాదని హితవు పలికారు. నియోజకవర్గంలోని రామచంద్రాపురం గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కేసులు వారిలోనే అంతర్గతంగా ఏర్పడిన సంఘటనల వల్ల కేసులు అయ్యాయని, అవి ఎమ్మెల్యేకి సంబంధం లేకపోయినప్పటికీ ఆయనపై నింద వేయడం సమంజసం కాదని వారు అన్నారు. ఖమ్మంలో జరిగిన జన గర్జన సభకు లంకపల్లి గ్రామం నుండి ఆ సభకు వెళ్లారని వారి చెరువులలో విషం కలిపి చేపలను చంపారని చెప్పడం హాస్యాస్పదమని దమ్ముంటే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేస్తే నిజా నిజాలు పోలీసులే చెప్తారని అన్నారు. పరకొప్పు రామారావుచేత నీతి మాలిన రాజకీయాలు, చిల్లర రాజకీయాలు చేయవద్దని సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తే ప్రజలు సహించరని వారు హెచ్చరించారు. దేశంలో మత సామరస్యాలు లేని రాష్ట్రం ఒక తెలంగాణ అని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఒక మత గర్షణ కూడా జరగలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలకు, మతాలకు సమాన హక్కులు, సౌకర్యాలు కల్పిస్తూ వారి పండుగలను సాంప్రదాయబద్దంగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుపుకుంటున్నారని, ఇటువంటి మంచి వాతావరణంలో జీవిస్తున్న ప్రజల మధ్య మత గర్షణలు జరుగుతున్నాయని వారు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసులు అన్నారు. దేశంలోని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీలు ఒకటే తప్ప మరియు వృద్ధులకు రూ. 4 వేలు పింఛను ఆ రాష్ట్రాలలో అమలు చేసిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి చూయించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎ స్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యువజన సంఘం అధ్యక్షులు వల్లభనేని పవణ్, మున్సిపల్ కౌన్సిలర్‌లు షేక్. చాంద్‌పాషా, అద్దంకి అనీల్, గ్రాండ్ మౌలాలి, మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబీ, రఘు, నర్సింహారావు, ఆనందరావు, బీఆర్ఎస్ నాయకులు మలికంటి శ్రీను, నరుకుళ్ల శ్రీను, పర్వతనేని వేణు తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులలో పర్యటించిన డా. మట్టా



**సత్తుపల్లి, జూలై 5, ప్రభాతవార్త:**
సత్తుపల్లి పట్టణంలోని పలు వార్డులలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ పలు వర్గాలకు చెందిన ప్రజలను కలుసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు నాలుగు నెలల వ్యవధిలో జరగనున్న దృష్ట్యా ఇప్పటి నుండే ప్రజలలో తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ పలు వీధులలో పర్యటించారు. బుధవారం సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ సెంటర్, లలిత్‌కుమార్ రోడ్డులోగల తాపీ వర్కర్స్, మట్టిదిగుమతి కార్మికులు, మహిళా కార్మికులను, తాపీ మేస్త్రిలు, పేయింట్ మేస్త్రిలు, గ్రానైట్ వర్కర్లు, రిక్షా కార్మికులు, రోడ్డు పక్కన చిరు వాపారులు,టీ స్టాల్స్ యజమానులు తదితర కార్మికులను కలుసుకొని పాత సెంటర్ వరకు పాదయాత్ర చేస్తూ ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ వరంగల్‌లో జరిగిన సభ డిక్లరేషన్, మొన్న ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ మాన్ ఫెస్టో వివరాలతో కూడిన కరప్రతాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఇందిరమ్మ రాజ్యం కోసం మనమందరం కృషి చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ కోరారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఒకే సారి రైతుకు రూ. 2 లక్షలు రుణ మాఫీ, గ్యాస్ బండ ధర రూ. 500, వృద్ధులకు రూ. 4 వేలు పింఛను తదితర సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేయనుందని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. డాక్టర్ మట్టా దయానంద్ వెంట జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస, మొరిశెట్టి సాంబశివరావు, దొడ్డా శ్రీనివాసరావు, గంగిశెట్టి ప్రసాద్,ఫయాజ్, ఇమ్మినేని ప్రసాద్, అలువాల కరుణాకర్ తదితరులున్నారు.

## ముమ్మరంగా 58, 59 జీవో సర్వే



**కల్లూరు, జులై 05, ప్రభాతవార్త**
కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 58, 59 జీఓ సర్వే ఇంటింటికి దరఖాస్తుదారుల ఇళ్ళకు వెళ్ళి క్షేత్రస్థాయిలో ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ ఆధ్వర్యంలో తహశీల్దార్లకు రెవెన్యూ సిబ్బంది సర్వే చేస్తున్నారు. మరో వారం రోజుల్లో పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని, తదుపరి సమాచారం ఆన్‌లైన్లో పొందుపరచి వారికి కొద్ది రోజుల్లోనే పట్టాలు పంపిణీ చేస్తామని 125 గజాలు పైబడిన వారైతే వారు మూడు దఫాలుగా ప్రభుత్వానికి నగదు చెల్లించాలని రెవెన్యూ సిబ్బంది దరఖాస్తు దారులకు అవగాహణ కల్పిస్తూ పరిశీలిస్తున్నారు. నారాయణపురం, కల్లూరు ఎన్ఎస్‌పి, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు తదితర మండలాల తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్ళకు వెళ్ళి పరిశీలిస్తున్నారు. డివిజన్‌లో 58 జీవో ప్రకారం 4469 మంది కాగా జీవో ప్రకారం 1662 మొత్తం 6132 మంది లబ్ధిదారులు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఆన్‌లైన్ దరఖాస్తుల ద్వారా పరిశీలన చేస్తున్నట్లు ఆర్డిఓ తెలిపారు.

## ప్రతి విద్యార్థి ఆదర్శంగా తయారుకావాలి

### - పేద విద్యార్థులకు పాఠశాల కిట్లు పంపిణి



**కల్లూరు, జులై 05, ప్రభాతవార్త**
పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో సీఐ హనూక్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాలకు చెందిన వంద మంది పేద విద్యార్థులకు లక్ష రూపాయలు విలువచేసే పాఠశాల కిట్లు స్థానిక య సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని తీసుకోవాలని, ఎంపిక చేసుకోవాలని, అక్షరం అనే ఆయుధంతో లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రామానుజం, ఎంపిపి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పెనుబల్లి ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఏన్కూరు ఎస్సై రవి, కల్లూరు ఎస్సై రఘు, వియం. బంజర్ ఎస్సై సూరజ్, వేంసూరు ఎస్సై సురేష్, ప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు.




## పోడు సాగుదారుల సమస్యలు పరిష్కరించాలి



**తల్లాడ, జులై 05, ప్రభాతవార్త**
పోడు సాగుదారుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ మండల కమిటి ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ డిప్యూటి తహశీల్దార్ టి. వనజకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, మండల కార్యదర్శి కొండె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోడు సాగుదారులందరికి పట్టాలిస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం కొంత మందికి మాత్రమే పట్టాలిచ్చి చేతులు దులుపుకుందన్నారు. పోడు సాగుదారులకు రైతుబంధు ఇవ్వాలని, ఉచిత ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయాలని లేనియెడల సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోడు సాగుదారులు డి. సత్యం, జి. పుల్లమ్మ, సిహెచ్. రావేలు, మరియమ్మ పాల్గొన్నారు.

## సమ్మె జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ



**తల్లాడ, జులై 05, ప్రభాతవార్త**
పంచాయితీ కార్మికుల రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో బుధవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, పంచాయితీ కార్మికులు టి. తిరుపతిరావు, టి. వెంకటేశ్వర్లు, టి. మహేష్, ఎస్‌కె. నాగుల్‌మీరా, ఎస్‌కె. ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## అభయా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగు వితరణ




**పెనుబల్లి, జులై 05, ప్రభాతవార్త**
అభయా లయన్స్ క్లబ్ ఆఫ్ వియం. బంజర్ ఆధ్వర్యంలో లక్ష్య స్కూల్ వీధిలో చిరు వ్యాపారం చేస్తున్న హరిప్రియ అనే మహిళకు అభయా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడా రామారావు, ప్రధాన కార్యదర్శి ఈమని వెంకట్రావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ చలమాల నరసింహారావు, జక్కంపూడి రాజేశ్వరరావు, సభ్యులు చల్లని నీడనిచ్చే గొడుగును వితరణ చేశారు. చిరు వ్యాపారులకు అభయా లయన్స్ క్లబ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అధ్యక్షులు మేడా రామారావు పేర్కొన్నారు.

## విద్యార్థినులకు నోట్‌బుక్స్ పంపిణి

**పెనుబల్లి, జులై 05, ప్రభాతవార్త**



పెనుబల్లి ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినులకు బుధవారం నోట్‌బుక్, కార్పెట్లు, బెడ్‌షీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చీపు లక్ష్మీకాంతమ్మ, హెచ్‌డబ్ల్యూఓ షేక్ దర్గాబి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శేఖర్ కుటుంబానికి వైస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి చేయూత

*నేరేడుచర్లటౌన్ జూలై 5 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీకి చెందిన ఒంగోజు శేఖర్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా బుధవారం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. శేఖర్ చిత్రపటానికి పూలమాలలువేసి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రామాపురంకు చెందిన మొండె నాగరాజు ఇటీవల మరణించగా దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్‌గుర్రం మార్కండేయ, బిఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంట సైదులు, రూపాని ఉదయ్, టి.శ్రీకాంత్,కొమర్రాజు వెంకట్, రాజేష్, ఇంతియాజ్,మురళి పాల్గొన్నారు.

## హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



*నేరేడుచర్లరూరల్ జూలై 5 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏరాటు చేసిననర్సరీల ద్వారా పంపిణీ చేస్తున్న మొక్కలు చాలా నాణ్యమైనవని, ప్రతి ఒక్కరు మొకలను తీసుకొని నాటి పెంచుకోవాలన్నారు. పంచాయితీపరిధిలో ఉన్న ప్రతి రహదారి వెంట సుమారు 15వేల మొక్కలను నాటనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి కె.పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ బుడిగె శోభన్‌బాబు, వార్డు మెంబర్ రేణుక శేఖర్, మేకపోతుల పిచ్చయ్య, బుడిగె వెంకటేశ్వర్లు, గొడ్డేటి పుష్ప, నాగేశ్వరరావు, పగిడిపల్లి సుజాత, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జూలై 5 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు,కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగులు, సిబ్బంది నిరసన ధర్నా



*నేలకొండపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*

వైద్య, ఆరోగ్య శాఖలో పని చేస్తున్న వైద్య సిబ్బంది హాజరు విషయమై ఉద్యోగులకు, ఫీల్డ్‌స్టాఫ్‌కి బయోమెట్రిక్ ఫేస్‌యాప్ ద్వార హాజరు అనే విధానాన్ని అమలు చేసే యోచనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో వైద్య ఉద్యోగులు, సిబ్బంది బుధవారం నేలకొండపల్లి లోని పిహెచ్‌సి ముందు నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం, స్దానిక పిహెచ్‌సి కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ చావా దుర్గకు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జూల కొండలరావు, నాయకులు వీరన్న, యశోధ, తిరపతమ్మ, జ్యోతి, రమణ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం



*నేలకొండపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*

రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ నెల 10వ తేదీన నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రైతాంగం ధర్నాను జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ నేటి వరకు అమలుకు నోచుకోలేదని ఆయన అన్నారు. వర్షాల వలన పంట ఉత్పత్తులు తడిచిపోయి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు బిల్లులు నేటి వరకు రైతులకు చెల్లించక పోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షుడు ఇంటూరి అశోక్, కార్యదర్శి రచ్చ నర్సింహరావు, నాయకులు రాయల రవి, ఆలగడప అంజయ్య, మారుతి కొండలరావు, సిరికొండ నాగేశ్వరరావు, శీలం అప్పారావు, బండి రామ్మూర్తి, తేజావత్ కిరణ్, దుగ్గి నర్సింహరావు, దండా సైదారావు, చావా రామయ్య, తెల్లమేకల శేషుబాబు, ఎస్‌కే.మహిమూద్, అమరనేని బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ ధ్యేయం

*మునుగోడు జూలై 4 ప్రభాతవార్త*

తరగతి గదిలోని విద్యార్థుల చేతిలో దేశ భవిష్యత్ నిర్మాణం ఉంటుందని కస్తూరి ఫౌండేషన్ సభ్యులు వీరమ్ల సురేష్‌గౌడ్ అన్నారు. మండలపరిధిలోని కొంపెల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు మంగళవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్యారంగాన్ని సేవారంగంగా ఎంచుకొని కస్తూరి ఫౌండేషన్ ద్వారా 2017 సంవత్సరం నుండి పని చేస్తుందని తెలిపారు. మన ఊరు మన బడి మన బాధ్యత అనే నినాదంతో పేదవాడు చదువుకు చేరువ కాకపోతే చదువే పేదవాడి చెంతకు చేరాలని స్వామి వివేకానంద ప్రబోదాలను స్ఫూర్తి గా తీసుకొని ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వీరమళ్ల సురేష్‌గౌడ్, పిన్ని ంటి నరేందర్‌రెడ్డి, సమ్మిడి నవీన్‌రెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు యాదగిరి, యువకులు మొగుదాల ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారానికి ఆల్ పెన్షనర్స్ ధర్నా



*నేలకొండపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*

పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నేలకొండపల్లి లోని సబ్ ట్రెజరరీ కార్యాలయం ముందు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసంఘం సభ్యులు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు వారు గ్రామంలో ప్రదర్శన జరిపారు. ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్‌లను చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డిఆర్‌ఎలను విడుదల చేయాలని, ఈ కుటీర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ఇపిఎస్ పెన్షనర్‌లకు ఆసరా పెన్షన్‌లు మంజూర్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హెల్త్‌స్కీం కింద అన్ని కార్పోరేట్ వైద్యశాలలో నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్‌లతో వారు నినాధాలు చేసారు. ధర్నా అనంతరం, ఎస్‌టివో ఎన్‌వి కృష్ణారావుకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోపిచంద్, కార్యదర్శి నెల్లూరి వీరబాబు, జిల్లా నాయకులు రాజేంద్రప్రసాదు, వెంకంరటామారావు, పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు, కార్యదర్శి సిహెచ్.భాస్కరరెడ్డి, గౌరవాధ్యక్షుడు వల్లంచెట్ల భాస్కరరావు, డివిజన్ నాయకులు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, మానుకొండ దుర్గారావు, దాసరి స్వామినాధం, మంకెనపల్లి నర్సింహరావు, పుసులూరి భాస్కరరావు, ఏలూరి కోదండరామారావు, తోట రామయ్య, ఏలూరి సురేష , ఏలూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ గర్జన సభను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*

ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం నందు జరుగనున్న బ్రహ్మ గర్జన సభను జయప్రదం చేయాలని బ్రహ్మ గర్జన ఉమ్మడి ఖమ్మం జిల్లా కోకన్వీనర్, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఇంగువ రామకృష్ణశర్మ, జిల్లా కన్వీనర్ వనం కృష్ణవేణి పిలుపు నిచ్చారు. బుధవారం ఇక్కడ మాట్లాడుతూ పౌరహిత్యం, అర్చకత్వం బ్రాహ్మణుల కులవృత్తిగా గుర్తించాలని, పేద భ్రహ్మణులకు పెన్షన్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు మంజూర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బ్రహ్మ గర్జన సభకు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కాండూరి ఆదిత్యసరస్వతికుమార్, శ్రీధర్, నాగమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, పురాణం దివాకర్‌శర్మ, తుంగతుర్తి కోటేశ్వరరావు, చల్లా హరనాద్‌బాబు, తూపురాణి మధుసూదనాచార్యులు పాల్గొన్నారు.

## బ్రహ్మగర్జన బహిరంగ సభ జిల్లా కన్వీనర్‌గా ఫణికుమారశర్మ

*నేరేడుచర్లటౌన్ జూలై 5 ప్రభాతవార్త*

ఈనెల 9న హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే తెలంగాణ బ్రహ్మగర్జన బహిరంగ సభకు సూర్యపేట జిల్లా కన్వీనర్‌గా అన్నంబొట్ల ఫణికుమారశర్మను బహిరంగ సభ చైర్మన్ వెల్లంపల్లి జగన్‌మోహన్‌శర్మ నియమిస్తూ పత్రాన్ని జారీ చేశారు. బ్రాహ్మణుల హక్కుల సమస్యల సాధనకై నిర్వహించే బహిరంగ సభ జయప్రదం కోసం తనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు శర్మ తెలిపారు.

# క్రీడలకు పెద్ద పీట

**-క్రీడల్లో గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలి**
**-క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు**





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలను ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీ సహకారంతో దుమ్ముగూడెం మండలం పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు బుధవారం రేగా కాంతారావు చేతులమీదుగా బహుమతి ప్రధానం షీల్డ్‌లను అందించారు. గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రఘులెవెన్ బండిరేవు టీం రూ.35వేలు నగదును షీల్డ్‌ను అందించారు. ద్వితీయ బహుమతి హరిగోవింద్ టీం కైవసం చేసుకోగా రూ.20వేల నగదును, షీల్డ్‌ను ఆ టీంకు అందించారు. మూడవ బహుమతి ధోని లెవెన్ టీం కైవసం చేసుకోగా ఆ టీంకు రూ.7వేల నగదును షీల్డ్‌ను అందించారు. క్రీడాకారులు గెలిచినప్పుడు పొంగిపోకుండా ఓడినప్పుడు కృంగిపోకుండా గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి తమ తమ రంగాల్లో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని యువత పెడదారి పడకుండా క్రీడల్లో పాల్గొని శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ క్రీడాకారులకు అండగా నిలవాలని, క్రీడాకారుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని రేగా కాంతారావు గుర్తుచేశారు.

**-నూతన క్రీడామైదానం నిర్మాణం పరిశీలన**

పోలీసు శాఖ ఆధ్వర్యంలో ములకపాడు గ్రామం వద్ద నూతనంగా రూ.2కోట్ల నిధులతో నిర్మిస్తున్న క్రీడామైదానాన్ని ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు పరిశీలించారు. క్రీడామైదానం నిర్మాణం పూర్తి అయితే దుమ్ముగూడెం మండలంలోని యువత క్రీడల్లో పాల్గొని రాణించేందుకు క్రీడామైదానం దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, దామెర్ల శ్రీనివాస్, టోర్నమెంట్ నిర్వహక కమిటీ సభ్యులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**-మణుగూరులో రూ.1.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05 :** అన్ని వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని అభివృద్ధిని చూసి ఓర్వలేక విపక్షాలు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం మణికంఠనగర్ గ్రామంలో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రకాల అభివృద్ధి రాష్ట్రంలో జరుగుతుందని అనతి కాలంలోనే అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రతి పల్లెలో అభివృద్ధితోపాటు పచ్చదనంతో నిండి ఉన్నాయన్నారు. పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానాన నిలబెడతానని అన్నారు. ప్రజలు సంతోషంగా జీవనం సాగించాలనేదే తన ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్ బచ్చల భారతి, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, మండల పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, సాగర్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, తుంగల చంద్రకళ, మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**అధికారులకు సమ్మె నోటీస్ అందజేసిన కార్మికులు**
**వేతనాల పెంపు, సర్వీస్ క్రమబద్ధీకరణకు డిమాండ్**
**సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన**



**ఖమ్మం, ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు, మండల పరిషత్ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. గత నాలుగు రోజులుగా ఆయా మండలాల్లో గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మె నోటీసులను అందజేస్తున్నారు. నేటి నుండి నిరవధిక సమ్మెను కొనసాగించనున్నారు. జీవో 60 ప్రకారం వేతనాలను పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ల విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నేటి నుండి సమ్మె బాట పట్టనున్నారు. ఐడి యాక్ట్ 1947, సెక్షన్ 22 అనుసరించి సమ్మె నోటీస్ అందజేశారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు గ్రామపంచాయతీల్లో విధులను నిర్వహిస్తున్నారు. పనికి గుర్తింపు లేకపోవడం, భద్రత కల్పించకపోవడం, కనీస వేతనాలు చెల్లించకపోవడం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. దీంతో సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నిలుపుకోలేదు. దీంతో తిరిగి సమ్మె చేపట్టేందుకు సిద్ధమయ్యారు. పిఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ. 19 వేలు వేతనం చెల్లించాలని జీవోలో పేర్కొన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్, ఇతర ఫీల్డ్ సిబ్బందికి రూ. 19,500 వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయలేదు. గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన కొరవడడంతో కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. 2011 జనాభా ప్రాతిపదికన 500 మందికి ఒక కార్మికుడిని నియమించి పనులు చేయిస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికులను నియమించకపోవడంతో ఉన్న కార్మికులపై పనిభారం పడుతుంది. జీవో నెంబర్ 51 విడుదలకు ముందు పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. సమాన వేతనాలు ఇవ్వాలి. వేతనాలకు బడ్జెట్ ప్రభుత్వమే కేటాయించాలి. జీవో నెంబర్ 51 ప్రకారం మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రద్దు చేయాలని కోరినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. గ్రామపంచాయతీల్లో ట్రాక్టర్లను నడిపేందుకు ప్రత్యేక డ్రైవర్లు లేరు. ఉన్న కార్మికులతోనే డ్రైవింగ్ చేయిస్తున్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం లేదు. ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో కార్మికులు, ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. వేతనాలు పెంచకపోగా సర్వీస్ క్రమబద్ధీకరణ జరగడం లేదు. దీంతో నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టనున్నట్లు నోటీసులు అందజేసి సమ్మెకు సిద్ధమవుతున్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ. 10 లక్షలు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు. ఆదాయం ఉన్న గ్రామపంచాయితీల్లో వేతనాలను పెంచాలంటున్నారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్‌గా రూ. 5 లక్షలు ఇవ్వాలంటున్నారు. కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు నిలిపివేయాలని తదితర డిమాండ్లతో గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు నిరవధిక సమ్మె చేయనున్నారు. నేటి నుండి గ్రామాల్లో పనులు స్తంభించనున్నాయి. సమ్మె నోటీస్ ఇచ్చి వారం రోజులు గడిచినా ఈ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడంతో నేటి నుండి గ్రామాల్లో పారిశుద్య పనులతో పాటు ఇతర పనులు స్తంభించనున్నాయి. ఈ సారి మా త్రం సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు అంటున్నారు. ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోనుందో వేచి చూడాలి.

## జిల్లా కోర్టులో నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

**కొత్తగూడెం లీగల్, జూలై 5 – ప్రభాతవార్త:**







జిల్లా నూతన కోర్టు జూన్ రెండో తేదీన ఏర్పాటు చేయబడింది. అంతకుముందు ఐదవ అదనపు జిల్లా జడ్జి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమింపబడిన పోసాని రాధాకృష్ణమూర్తి నూతనంగా ఏర్పడిన ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ కోర్టు ఇంచార్జిగా ఇప్పటి వరకు పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముగ్గురు సీనియర్ న్యాయవాదులను నియమించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పోసాని రాధాకృష్ణమూర్తిని నియమించారు. ఫోక్సో కోర్టుకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది వెలగల నాగిరెడ్డిని నియమించారు. 1983లో ప్రముఖ సీనియర్ న్యాయవాది బొల్లేపల్లి లక్ష్మీనారాయణ వద్ద జూనియర్‌గా పనిచేశారు. మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది రావి విజయకుమార్‌ను నియమించారు. రావి విజయ్‌కుమార్ ప్రముఖ సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్‌బాబు వద్ద జూనియర్‌గా పనిచేశారు.